# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
## నల్లగొండ
08 పేజీలు మంగళవారం 14 నవంబర్ 2023 www.navatelangana.com





# బరిలో ... బడా నేతలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో హెమాహెమీలు పోటీ పడుతున్నారు. సీనియర్ నేతలు, మంత్రి, మాజీ మంత్రులు మరో మారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. నామినేషన్ల ఘట్టం పూర్తి కావడంతో అభ్యర్థులు ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీపావళి పండుగ పూర్తి కావడంతో నేటి నుంచి ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక నాయకులు, సీపీఐ(ఎం) అగ్ర నేతలు పర్యటించనున్నారు. మిగిలిన 15 రోజుల్లో విస్తృత ప్రచారం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీలో అందరూ ఒకటికంటే ఎక్కువసార్లు పోటీ చేసిన వారే ఉన్నారు. కాంగ్రెస్‌లో నలుగురు మినహా మిగిలిన వారు గత ఎన్నికల్లో పోటీ చేసిన వారే తలపడడం విశేషం.



- పోటీలో సీనియర్ నేతలు..!! మంత్రి, మాజీ మంత్రులు
- అన్ని స్థానాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్
- 7 స్థానాల్లో సీపీఐ(ఎం), 11 స్థానాల్లో బీజేపీ పోటీ
- జిల్లాకు రానున్న సీఎం, కేంద్ర మంత్రులు, అగ్రనేతలు

నవతెలంగాణ మిర్యాలగూడ

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో పోటీ చేసిన వారే మరో మారు పోటీ చేస్తున్నారు. ప్రధానంగా అధికార బీఆర్ఎస్ పార్టీలో 12 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ ఇచ్చి కేటాయించారు. కాంగ్రెస్ పార్టీలో నలుగురు మినహాయించి మిగిలిన ఎనిమిది మంది పాత వారే పోటీ పడుతున్నారు. సీపీఐ(ఎం) తరపున మిర్యాలగూడ నుంచి జూలకంటి రంగారెడ్డి మినహాయించి మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో కొత్తవారు తలబడుతున్నారు. బీఆర్ఎస్ నుంచి మంత్రి జగదీశ్ రెడ్డితో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్‌లో మాజీ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలో మరో మారు ఎన్నికలో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. భువనగిరి నుంచి కుంభ అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు నుంచి బీర్ల అయిలయ్య, మిర్యాలగూడ నుంచి భత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి నుంచి మందుల సామేల్ కొత్తగా ఈసారి ఎన్నికల బరిలో నిలిచారు. బీజేపీ తరఫున 11 నియోజకవర్గాలలో కొత్త అభ్యర్థులు బరిలో ఉన్నారు. కోదాడలో మొదటిసారిగా జనసేన పార్టీ తరపున సతీష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బహుజన సమాజ్ పార్టీ తరఫున కొన్ని నియోజకవర్గాల్లో కొత్తగా అభ్యర్థులు పోటీపడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తరపున టికెట్లు ఆశించి రానివారు నల్గొండలో పిల్లి రామరాజు యాదవ్, సూర్యాపేటలో పటేల్ రమేష్ రెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు.

**అన్ని నియోజకవర్గాల్లోనూ గట్టి పోటీ**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం) పార్టీల మధ్య హోరాహోరీగా పోరు ▸ మిగతా 7లో...



## నేను లోకల్..నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి

- జూలకంటి రంగారెడ్డి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

'45ఏండ్లుగా మిర్యాలగూడలో రాజకీయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నాను.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నాను... నేను మీ వాడిని...నేను లోకల్...నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి' అని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్ ను, ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను, రైతు బజార్‌లో కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు అమ్మే వారిని కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరముందన్నారు. ఇతర పార్టీల ▸ మిగతా 7లో...

## కోడ్ ఉల్లంఘనలు ఉంటే ఫిర్యాదు చేయండి

- జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి. కర్ణన్ 8లో...



## అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. సోమవారం ఆయన ఆలేరు నియోజకవర్గ సంబంధించి వాసాలమర్రి, భువనగిరి నియోజక వర్గం సంబంధించి గూడూరు అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీము, వీడియో సర్వైవల్ టీమ్, స్టాటిస్టికల్ సర్వైవల్ టీముల కంట్రోల్ రూమును సందర్శించి టీముల పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూము, ఎంసీఎంసీ. సెంటర్ సందర్శించి ఎన్నికల నిర్వహణ, 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఎపిక్ కార్డుదారులకు సమాచారం, ఫిర్యాదుల పరిష్కారం, సి-విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను, రికార్డులను పరిశీలించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



### ఉమ్మడి నల్గొండ జిల్లాలో ...
## 73 నామినేషన్లు తిరస్కరణ

- మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే రేపల్లె శ్రీనివాస్ నామినేషన్ తిరస్కరణ

నవతెలంగాణ- మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను సోమవారం పరిశీలన జరిపారు. ఇందులో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 73 నామినేషన్లు తిరస్కరణ గురైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే రేపల్లె శ్రీనివాస్, మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి నామినేషన్లను తిరస్కరించారు నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయలేదని ▸ మిగతా 7లో...



## సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో 30కుటుంబాలు సీపీఐ(ఎం) లో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. అందులో సోమవారం 10 కుటుంబాలు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరాయి. సీతారాములు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆలింగంపల్లి సైదులు, లింగంపల్లి రాజు,కొత్త శ్రీశైలం,ఈదుల విక్రమ్,దాసరి యాదవరెడ్డి,వంగూరి అశోక్‌లు ఉన్నారు. పుట్టపాక గ్రామంలో సీపీఐ(ఎం) ప్రజల కోసం ఆలోచిస్తూ కరోనా కష్టాల్లో ఉన్న ప్రజలను చైతన్య పరుస్తూ ,వారికి అండగా నిలిచి సుమారు 10 లక్షల రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు, మందులు పంపిణీ చేశారని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com




## మృతుని కుమారుని చదువుకు జయవీర్ భరోసా

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కుంకుడుచెట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రమావత్ గోవింద్ అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బంది వల్ల సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్నసాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మంచి కార్యకర్తను కోల్పోయానని ఆవేదన చెందారు. వారి కుమారుని చదువుకు అయ్యే ఖర్చులను మొత్తం తానే బరిస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామావత్ చందు నాయక్, నాయకులు, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

# అభివృద్ధిని విస్మరించిన వారిని ఓడించండి

- పేదలకు సొంతింటి కల.. కలగానే మిగిలిపోయింది
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో 2013లో విలీనమైన ఏడు గ్రామపంచాయితీల అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎం) నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. ఆదివారం చర్లపల్లిలోని సప్తగిరి విలాస్ సాయి ద్వారకా, సాయి బాలాజీ, సాయి సదన్ తదితర గేటెడ్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం నల్లగొండ మున్సిపాలిటీలో విలీనమైన ఏడు గ్రామాలను పట్టణీకరణ చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ విఫలమయ్యారని ఆరోపించారు. వేలాదిమంది పేదలు ఇంటి స్థలాలు లేక సొంత ఇంటి నిర్మాణం కలగానే మిగిలిపోయిందని అన్నారు. చర్లపల్లిలో అద్దంకి బైపాస్ వెంట సర్వీసు రోడ్డు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణ ప్రజల అవసరాలను తీర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతూ ప్రతిపక్ష పాత్ర కమ్యూనిస్టులు పోషిస్తారని ప్రజలందరూ ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీమ్, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దండెంపల్లి సరోజ, భూతం అరుణ, కాసర్ల గౌతంరెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, గౌరీదేవి మధు, జంజరాల సైదులు, మల్లయ్య, కాసర్ల సాత్విక్ పాల్గొన్నారు.

# 9 ఏండ్లయినా మేనిఫెస్టో అమలు చేయలేదు



- నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 ఏండ్లయినా.. కనీసం ఆ పార్టీ మ్యానిఫెస్టోను కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటని నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మండిపడ్డారు. సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో వీరేశం ప్రసంగించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనల మేరకు ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల జీవితాలు మార్చే గ్యారంటీ పథకాలన్నారు. అన్నారు మూడు ఎకరాల భూమి దళిత ,బిసి బంధు నిరుద్యోగ భృతి అమలుకు నోచుకోలేదని అన్నారు. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిందని అన్నారు. ఉద్యోగ పరీక్షలు లీకై నిరుద్యోగ నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దించాలని అన్నారు. యువ నాయకులు కుక్కల దిలీప్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ,మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, మాజీ మదర్ డైరీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ కౌన్సిలర్లు కోనేటి కృష్ణ రేముడాల లింగస్వామి పార్టీ నాయకులు జంపాల వెంకన్న ,జిట్ట చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-మునుగోడు

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటనలు చేసి రైతుల చేతుల్లోకి పత్తి వచ్చి నెల రోజులు గడుస్తున్న సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు దళారులు చేతుల్లో మోసపోతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం మండిపడ్డారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తమ పత్తిని దళారులకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులు ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు మండల నాయకులు లింగస్వామి శ్రీను మల్లేష్ ఉన్నారు.

# ప్రతి జర్నలిస్టుకూ ఇంటి స్థలం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తను ఎమ్మెల్యేగా గెలిస్తే మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క జర్నలిస్టుకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేయిస్తానని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని జర్నలిస్టులతో ప్రత్యేక సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్ట్ సమస్యలు తీరుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఒక్క కుటుంబం చేతిలో బందీ అయిఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ నేడు అప్పుల తెలంగాణగా సీఎం కేసీఆర్ మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, నాయకులు అనంత స్వామి గౌడ్, నియోజకవర్గ జర్నలిస్టులు ఉన్నారు.

## రేపు సీపీఐ(ఎం) అభ్యర్థి చిన్న వెంకులు పర్యటన

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు రేపు (15వ తేదిన) చిట్యాల మండలంలో పర్యటించి ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకులు జిట్టా నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన వివరాలు ఇలా వెంకటాపురం, నేరేడు, ఎలికట్టె, వెంబాయి, తాళ్లవెల్లంల, మొగలిదోరి, బోయగుబ్బ, చిన్నకాపర్తి, పెద్ద కాపర్తి, ఆరెగూడెం, ఉరుమడ్ల, చిట్యాల శివనేనిగూడెంలలో ఉన్నది కావునా పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కార్యదర్శులు అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీనులు విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డుకు చెందిన 20 మంది యువకులు సోమవారం వివిధ పార్టీల నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మరోసారి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ గుండె బోయిని సైదులు, వేలుపల్లి వెంకన్న, చిర్రబోయిన రాములు, చీరబోయిన నరసింహ, చీరబోయిన రమేష్, ముడుపు భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, యాదయ్య, గోపాల్, కట్ట యాదయ్య, కృష్ణ, నరసింహ, పులేందర్ పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంకు బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-హాలియా



ఇటీవల ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన మాసిన సత్యం రెడ్డికి పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంకు హాలియా నందు భీమా సౌకర్యం కలిగి ఉన్నందున ఒక లక్ష రూపాయల చెక్కును సోమవారం హాలియా శాఖ నందు వారి కుటుంబ సభ్యులకు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం బ్రాంచ్ మేనేజర్ గంజి కుంట్ల యాదగిరి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండాలని తద్వారా ఇలాంటి పరిణామాలు జరిగినప్పుడు వచ్చే ప్రతిఫలం భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు రమణ రాజు, నాగిరెడ్డి, మరియు బ్యాంకు సిబ్బంది అకౌంటెంట్ సతీష్, మోహనా చారి, వెంకన్న, కోటయ్య, షాహన్, సైదులు, బాలు, బ్యాంకు ఆడిటర్ జంగయ్య పాల్గొన్నారు.

## 'కుంభం రాములు మృతి బాధాకరం'

నవతెలంగాణ-చింతపల్లి



కుంభం రాములు మృతి చాలా బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ పరామర్శించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి వెంట గ్రామశాఖ అధ్యక్షులు చిక్కొండ పెద్దిరాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చాంద్ పాషా, పోలమోని యాదయ్య, ఇమ్రాన్ ఖాన్, శ్రీకాంత్ గౌడ్, కుంభం రామకృష్ణ గౌడ్ పుల్లెముల రవి, గౌని శేఖర్ పాల్గొన్నారు.

## నేడు చిట్యాలకు రానున్న మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షో చిట్యాలలో నిర్వహించనున్నారు. 14వ తేదీ, మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు చిట్యాల పట్టణ కేంద్రం చేరుకొని కనకదుర్గ సెంటర్ వద్ద మంత్రి కెటిఆర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పట్టణంలో కేటీఆర్ మాట్లాడడానికి ముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తారు.

## మాట జారిందా.. మనసులోని మాటా ?

- బీజేపీ గెలుస్తుందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి వ్యాఖ్య

నవతెలంగాణ-చిట్యాల

బీజేపీ 100 సీట్లతో అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నోరు జారారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తుందనడంతో అది విన్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇదే అదునుగా విపక్షాలు మాటా జారిందా లేక మనసులోని మాట బయటకు వచ్చిందాఅంటూ పలువురు వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన అద్దెంకి అంజి యువకునికి ఇల్లు దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదంలో సోమవారం కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇంద్రకంటి వెంకట్ రెడ్డి మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు ఘటన స్థలానికి పరిశీలించారు. జరిగిన ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. గడ్డంపల్లి వినయ్ రెడ్డి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని చేసి వారికి గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినారు. తమ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటదని చెప్పారు.

# బీఆర్ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

- 24 గంటల విద్యుత్ కావాలో..5గంటల విద్యుత్ కావాలో తేల్చుకోండి
- కాంగ్రెస్ వస్తే చీకట్లు , కరువు తప్పదు
- బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేది బీఆర్ఎస్సే.24 గంటల విద్యుత్ కావాలో...కాంగ్రెస్‌లో ఇస్తామంటున్న 5 గంటల విద్యుత్ కావాల్లో ప్రజలే తేల్చుకోవాలని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం చివ్వెంల మండలకేంద్రంలో, కోటినాయక్‌తండా, గాయంవారిగూడెం, వాల్యతండా, వట్టి ఖమ్మంపహాడ్, ,పాచ్యానాయక్ తండా, చందుపట్లలో జగదీశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో నిరంతర విద్యుత్ అంశం పై ఇంకా కాంగ్రెస్ నాయకులు గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.కర్నాటకలో కాంగ్రెస్ 5గంటలే విద్యుత్ ఇస్తుందని మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి చేసిన వ్యాఖ్యలే ఆ పార్టీ చేతగాని తనానికి నిదర్శనమన్నారు.కుమారస్వామి వ్యాఖ్యలతో మరో సారి కాంగ్రెస్ పనితనం బయట పడిందన్నారు.కావాలంటే కర్నాటకలో 18 గంటలు విద్యుత్ వైర్లు పట్టుకుని నిలబడతా తెలంగాణాలో మీరు సిద్ధమా? అంటూ ప్రశ్నించారు.ధైర్యం ఉంటే తెలంగాణాలో కరెంట్ తీగలు పట్టుకుని కాంగ్రెస్



నేతలు ఓట్లడగాలని సవాల్ విసిరారు.విద్యుత్ తీగలు పట్టుకుంటే కాంగ్రెస్ నేతలకు నిజాలు తెలుస్తాయన్నారు.కాంగ్రెస్ వస్తే చీకట్లు, కరువు తప్పదన్నారు.పోయిన కాంగ్రెస్‌ను మళ్లీ రానివ్వకుండా ఊరి బయట నుండే తరిమివేయడానికి ప్రజలు సిద్ధపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, జెడ్పీటీసీ భూక్యాసంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు,గుర్రం సత్యనారాయణరెడ్డి,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం, జటంగి వెంకటేశ్వర్లు, రామగిరి నగేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల గొంతుక మల్లులక్ష్మిని గెలిపించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



బడుగు జీవుల గొంతుక,సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం కోరారు.సోమవారం స్థానిక అనుములగూడెం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గతంలో సైకిల్‌యాత్రతో పాటు అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు.స్థానిక సమస్యలపై అవగా హన కలిగి వాటి పరిష్కారం కోసం కృషి చేసే మల్లులక్ష్మీ విజయానికి ప్రతిఒక్కరూ చేయూతనందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నకిరేకంటి శంభయ్య, రేపాకుల వెంకన్న, కుక్కడపు వెంకన్న, గోవిందు, గోవిందమ్మ, సైదమ్మ, కోటయ్య, ఓరుగంటి వెంకటేశ్వర్లు, సాముల నరేందర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొద్దాం

- కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



నియోజకవర్గంలో అంతా కలిసి కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొద్దామని అభ్యర్థి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రాజా నివాసంలో పెద్దిరెడ్డి రాజా,శెనగాని రాంబాబుగౌడ్,మధు గౌడ్‌లు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు.కార్యకర్తలంతా పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు. కేసీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే దక్కాయని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి,పోతుభాస్కర్, కక్కిరేణిశ్రీనివాస్, అంజాద్‌అలీ, చంటి బాబు, బైరుశైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నిండా ముంచిన బీఆర్ఎస్

- బీఎస్పీఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ ఆరోపించారు.మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ 2, గ్రూప్ 1 నోటిఫికేషన్లు రద్దవ్వడం, పేపర్ లీకేజీలు ఈ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.రూ.26 వేల కోట్లతో నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన దొంగ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు.ఆనాడు శ్రీకాంతాచారి లాంటి ఎంతో మంది నిరుద్యోగులు చేసిన త్యాగాల కృషి ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని గుర్తు చేశారు.అలాంటి ఉద్యమకారులకు న్యాయం చేయని ప్రభుత్వం వారి శవాల మీద రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. ఒక బహుజన బిడ్డగా అన్యాయాన్ని ప్రశ్నించినందుకే దుర్మార్గపు మంత్రి జగదీశ్‌రెడ్డి నాపై 75 అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని సీఎంను చేస్తే మనకు విద్య,వైద్యం ఉచితంగా లభిస్తాయని తెలిపారు. సూర్యాపేట గడ్డ నుండే బహుజన జండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లేష్‌యాదవ్, గడ్డంసైదులు, దేశబోయిన సురేష్, బొడపట్ల శ్రీను, చింతకాయల జానయ్య, పచ్చిపాలనవీన్, గండూరి కృపాకర్, గండూరి రమేష్, లింగానాయక్,మాంద్ర మల్లయ్య,సుంకరబోయినరాజు, కొండకిరణ్,అల్లిలింగరాజు, వడ్డేపల్లి అశోక్, కుంభం నాగరాజు పాల్గొన్నారు.



## మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలి

- ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను అన్నారు.సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బొల్లం మల్లయ్యయాదవ్‌కు మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా ముందుకు పోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి వెంకన్న ముదిరాజ్, తమ్మనబోయిన శంకర్ ముదిరాజ్, ధనుం జయ్ ముదిరాజ్,లింగం కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లో చేరిన బీఅర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

బీఆర్ఎస్ మండల నాయకులు అనివార్య కారణాలవల్ల నలిగిపోతూ వివిధ కార్యక్రమాలకు కొంతకాలంగా దూరంగా ఉంటున్న ఆ పార్టీ ప్రజాప్రతినిధులు,ఉద్యమకారులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి మందుల సామేల్ సమక్షంలో శనివారం రాత్రి కాంగ్రెస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మాజీమంత్రి రాంరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన వారు మాట్లాడారు. బీఅర్ఎస్ మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు తమకు ఆ పార్టీలో సముచిత స్థానం కల్పించలేదన్నారు.



కొన్ని కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహిస్తూ అగౌరపరిచారని ఆరోపించారు.నాటి ఉద్యమం నుండి సుపరిచితుడైన సామేల్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో మండలకేంద్రానికి చెందిన ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి,బిక్కుమల్ల సర్పంచ్ బొల్లేపల్లి అశోక్,సోములతండా ఎంపీటీసీ సజ్జన్‌నాయక్, తో పాటు అనేకమంది ఉద్యమకారులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెంకృష్ణారెడ్డి,దరిపల్లి వీరన్న, మేడేపల్లి అశోక్, జూలూరి కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు,పోస్టింగ్‌లు పెడితే కేసులు

నవతెలంగాణ-సూర్యాపేట

సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, పోస్టింగ్‌లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని కోరారు.అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళి జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ క్రమంలో వాట్సప్ గ్రూప్‌ల నందు రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలను ఉద్దేశించి అనుచిత వాక్యలు, అనుచిత ఫొటోలు పెట్టినందుకు గాను సంబంధిత బాధితుల పిర్యాదు మేరకు సూర్యాపేట పట్టణ పి.యస్ నందు ఒక కేసు, కాంటెస్టింగ్ అభ్యర్థుల ను కించపరిచేలా ఇతరులను రెచ్చగొట్టేలా స్టేటస్‌లో ఫొటోలు పెట్టినందుకు బాధితుల పిర్యాదు మేరకు మునగాల పీఎస్‌లో మరో కేసు నమోదు చేశామన్నారు.రెండు కేసులో మొబైల్ ఫోన్స్, ల్యాప్‌టాప్ సీజ్ చేశామన్నారు.వాట్సాప్ అడ్మిన్‌పై కూడా చర్యలు తీసుకోవడం జరిగి%శీ%దన్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## హుజూర్‌నగర్ బరిలో 35 మంది

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 మంది నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం స్క్రూట్నీలో ఐదు దరఖాస్తులను అధికారులు రిజెక్ట్ చేశారు.పోటీలో 35 మంది ఉన్నారు వారిలో నలమాద ఉత్తమకుమార్‌రెడ్డి కాంగ్రెస్,రాపోలు నవీన్‌కుమార్ బహుజన సమాజ్ పార్టీ,మల్లు లక్ష్మి, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సీపీఐ(ఎం), శ్రీలత చల్లా బీజేపీ,శానంపూడి సైదిరెడ్డి బీఆర్ఎస్, అవిరెండ్ల జ్యోతి ధర్మ సమాజ పార్టీ, నందిపాటి జానయ్య తెలంగాణ సకల జనుల పార్టీ,పిల్లుట్ల రఘు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, పెండెం వెంకటేశ్వర్లు అలవెన్స్ ఆఫ్ డెమోక్రటికల్ రిఫార్మ్స్ పార్టీ,లావణ్య పిల్లలమర్రి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా,వస్కుల సైదమ్మ ఎంసీపీఐ ఉన్నారు.వీరయ్య పసుపులేటి యుగతులసి పార్టీ, సాంబశివగౌడ్ దేశగాని యుగతులసి పార్టీ, సైదిరెడ్డి తిమ్మారెడ్డి ఆలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ, సోమగాని నరేందర్ ఆలిండియా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ,అంజపల్లి రవి స్వతంత్ర అభ్యర్థి, తండు ఉపేందర్ స్వతంత్ర అభ్యర్థి, కుక్కడపు వెంకటేశ్వర్లు , గంగిరెడ్డి కోటిరెడ్డి స్వతంత్ర, చిలక రాంబాబు స్వతంత్ర ఉన్నారు. చికూరిలీలావతి స్వతంత్ర, జాజుల శ్రీనాథ్ జాజుల శ్రీనాథ్ స్వతంత్ర, నాగేశ్వరరావు బానోతు, పిన్నెని సంపత్ కుమార్ స్వతంత్ర, పోతురాజు విజయ్ స్వతంత్ర, బండారు నాగరాజు,బాదే నరసయ్య,మచ్చ సందీప్,మధు సభావత్, మేడి రమణ, మోర్తాల వెంకట్‌రెడ్డి, యరవ సురేష్, భూక్యా రవినాయక్, లింగంకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

## 'కారు గుర్తుకు ఓటువేయాలి..గాదరిని గెలిపించాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

కారు గుర్తుకు ఓటు వేయాలి..గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు.సోమవారం మున్సిపల్‌కేంద్రంలోని మూడోవార్డు అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు.అభివృద్ధి సంక్షేమపథకాలు అందాలంటే మూడోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్,నాయకులు ఎర్రగణేష్, త్రిశూల్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలి

**• సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ**

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ కోరారు. సోమవారం మండలంలోని ముత్యాలపల్లి, చీమల కొండూరు, వీరవెల్లి, బస్వాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు నాయకులు అధికారం కోసం పార్టీలు మారి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.



బీఎన్‌తిమ్మాపురం భూ నిర్వాసితుల సమస్యల కోసం పోరాటం చేసినట్లు, పాదయాత్రలు కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహించినట్లు తెలిపారు. .ఈనెల 30న నిర్వహించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, అన్నం పట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్, వడ్డెబోయిన వెంకటేష్, శాఖ కార్యదర్శిలు బొడ ఆంజనేయులు, కళ్యాణ్, లక్ష్మీ నరసయ్య, నరాల చంద్రయ్య, ఉడుత విష్ణు, పశునాది రామచందర్, పల్లెర్ల వినోద్, మద్దేపురం బాల నరసింహ, భాస్కర్, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆటపాట**

ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో అభ్యర్థికి మద్దతుగా ఆడపాట నిర్వహించారు. సీపీఐ(ఎం) పోరాటాల ఆవశ్యకతను వివరిస్తూ, అభ్యర్థికి గెలిపించాలని కోరుతూ మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ఉపేందర్, శివకుమార్, నరేష్, శివ పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వలే

**• కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం**

**నవతెలంగాణ-రామన్నపేట**

తొమ్మిదిన్నర సంవత్సరాల కేసీఆర్ పాలనలో కొత్త రేషన్ కార్డులు, కొత్తగా పెన్షన్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, దరఖాస్తులు చేసుకొని ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం తెలిపారు. సోమవారం రామన్నపేట పట్టణంలో స్థానిక సీపీఐ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకొని చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కురుమవాడలో కొందరు రైతులు ధర్మారెడ్డి పల్లి కాల్వను పూర్తి చేయాలని వేముల వీరేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించి ఆయన మాట్లాడుతూ 2018 లోనే ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి, బునాది గాని కాల్వల వెడల్పుకు, ఆధునికీకరణకు 285 కోట్లు మంజూరయ్యాయని పనులు మంత్రి జగదీశ్‌రెడ్డి తన వారికి కాంట్రాక్టు ఇప్పిచ్చారని, నాలుగున్నర ఏండ్లు పదవిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పని పూర్తి చేయించలేకపోయారని ఆరోపించారు. ధర్మారెడ్డి పల్లి కాలువను పూర్తి చేసే బాధ్యత తనదని, చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, నార్మాక్స్



మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమిరోద్దీన్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదే శోభారాణి, పున్న జగన్మోహన్, పున్న రమేష్, గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, మందడి ఉదయ్ రెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, సర్పంచ్లు గోదాసు శిరీష, గుత్త నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఎండి రెహాన్, నాయకులు జేల్లా వెంకటేష్, అయ్యాడపు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయండి

**• బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్**

**నవతెలంగాణ-అడ్డగూడూర్**



తుంగతుర్తి నియోజకవర్గం లో ప్రతి పల్లెలోనూ జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే అబ్యర్థి గాదరి కిశోర్ కుమార్ కోరారు. మండలంలోని డి రేపాక , కంచనపల్లి , బొడ్డుగూడెం , చిర్రగూడూర్ , కోటమర్తి గ్రామాల్లో బి.అర్ ఎస్ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు నిర్విరామంగా తన ప్రచారాన్ని కొనసాగించారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బిఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులకు కేటాయించి అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ సహాయం అందని కుటుంబం లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది వ్యక్తికి సీఎం కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడీ ప్రభాకర్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి ధర్మేందర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించాలి

**నవతెలంగాణ-చిలుకూరు**

కాంగ్రెస్,సీపీఐలు కలిసిమెలిసి పనిచేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ హుజూర్ నగర్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని దొడ్డా నర్సయ్య భవనంలో నిర్వహించిన కాంగ్రెస్, సీపీఐ మండలసమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పొత్తులో భాగంగానే కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తం పద్మావతిని గెలిపించాలని సూచించారు గతంలో రెండు మూడు దఫాలుగా కమ్యూనిస్టు పార్టీలతో తమకున్న అనుబంధాన్ని వివరించారు కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్‌లు కలిసి పనిచేస్తే మండలం నుండి పదివేల మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రానున్న స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో పొత్తు ఇలాగే కొనసాగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి,కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కీత



వెంకన్న,సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఎడవెల్లి పుల్లారావు, ఎస్‌కె.సోందు, ఎస్‌కె.సహేబలి పాల్గొన్నారు.

# మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

**• ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత**

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

ఈ నెల 30న జరగనున్న ఎన్నికల పోలింగ్ లో తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 100 స్థానాలకు పైగా బీఆర్ఎస్ పార్టీ గెలుచుకొని మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎమ్మెల్యే



అభ్యర్థి గొంగడి సునీత అన్నారు. సోమవారం మండలంలోని పలు గిరిజన తండాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నరేండ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు కావడంతో పాటు ప్రతి గిరిజన తండాలో కూడా ఎంతో అభివృద్ధి జరిగాయని, మారుమూలన తండాలు, ఎంతో అభివృద్ధి చెందాయని.ఎన్నో ప్రాజెక్టను నిర్మించుకున్నామన్నారు.సీఎం కేసీఆర్ పట్టువదలని విక్రమార్కుడు లాగా అభివృద్ధి, సంక్షేమం పై దృష్టి పెట్టి అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాడన్నారు.కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు.ఆ పార్టీ ఇచ్చే నమ్మశక్యం కాని హామీలను నమ్మి ప్రజలు మోసపో వద్దన్నారు.ఈ సారి కూడా కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కకుండా ప్రజలు బ్రహ్మాండమైన తీర్పు ఇవ్వాలని కోరారు. ఎప్పుడు ప్రజలమధ్య ఉంటూ, ప్రజా సమస్యలను తన సమస్య లుగా భావించి, ప్రజలతో మమేకమై పనిచేసే తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మెన్‌బాల్ నరసయ్య, సర్పంచులు కవిత పాండు నాయక్,రాజన్ నాయక్, ఎంపీటీసీ పాత్యా పద్మ నాయక్,కట్ట శ్రీకాంత్, బోనకూరు మల్లేష్,బిక్కు నాయక్, జైపాల్,లింగా నాయక్,పాల్గొన్నారు.

# ప్రజలపక్షాన ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

**నవతెలంగాణ-నకిరేకల్**

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తాటికల్, మంగళపల్లి, మోదినిగూడెం, మర్రురు, చందుపట్ల, మండల పురం, చందంపల్లి, గొల్లగూడెం గ్రామాలలో సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం చట్టసభల్లో సామాన్యుని గొంతును అసెంబ్లీలో వినిపించేం దుకు పోరాటాల వారసత్వం కలిగి ఉన్న బొజ్జ చిన్న వెంకులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. సమాజ మార్పు కోసం తాడితో పీడత ప్రజానీకం కోసం సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తాగు, సాగునీరు, సబ్ స్టేషన్ లు, విద్యాసంస్థలు రహదారులు ప్రభుత్వ కార్యాలయాలు నాటి ఎమ్మెల్యే నర్ర రాఘవరెడ్డి హయాంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో గత 15 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ నర్ర రాఘవరెడ్డి వారసుడిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని తెలిపారు. విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసి సర్పంచ్ గా, సింగిల్విండో చైర్మన్ గా పనిచేశానని తెలిపారు. పేదలకు భూ పంపిణీ, ఇండ్ల



స్థలాల పంపిణీ, ఇండ్ల నిర్మాణం, వృత్తిదారులకు సంక్షేమ పథకాల కోసం ముందుండి పోరాడినట్లు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు తన వంతు కృషి చేశానన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పార్టీ సీనియర్ నాయకులు లక్పక రాజు, లోర్దు మారయ్య, టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, పుట్ట ముత్తి రాములు, బౌరోజి ఇందిరా, నాగమణి, కొప్పుల అంజయ్య, బండమీది ఎల్లయ్య, మర్రి బక్కయ్య, పైల లింగయ్య, ఒంటెపాక కృష్ణ, దోరేపల్లి ఎల్లయ్య, ఏర్పుల తాజేశ్వర్, బిక్షం రెడ్డి, జిల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నా వెన్నంటు ఉండే ప్రతికార్యకర్తనూ గుర్తుపెట్టుకుంటా

**• బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్**

**నవతెలంగాణ-కోదాడరూరల్**

నా విన్నంటూ ఉండే ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బొల్లం సమక్షంలో అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బోలికొండ జయరాజుతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కొంతకాలంగా పార్టీకి నిరంతరం కృషి చేశానన్నారు. అదే స్ఫూర్తితో జరగబోయే శాసనసభ ఎన్నికలలో మల్లయ్య యాదవ్‌కు గ్రామం నుండి భారీ మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు,బీఆర్ఎస్ నాయకులు



సోమపంగు నాగేశ్వరరావు, సూదుల రాములు, కొండపల్లి రవి ,కొండపల్లి పుల్లయ్య పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు, సాగు భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాదే

• సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమి పంచిన చరిత్ర ఎర్రజెండాదేనని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



అన్నారు. సోమవారం తిప్పర్తి మండలంలోని పజ్జూరు, ఆర్లగడ్డగూడెం, వెంకటాద్రిపాలెం, సోమవారిగుడంలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి40 కాల్వ కోసం కృషి చేసిన వాటిలో సీపీఐ(ఎం) ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు. తాను జెడ్పీటీసి గా ఉన్నప్పుడు ప్రాంతంలోని పజ్జూరు నుండి ఎర్లగడ్డ గూడం, వెంకటాద్రిపాలెం, సోమరిగుడం వెళ్ళే గ్రామాలకు రోడ్లు వేయించడంతోపాటు గ్రామాలలో పాఠశాలలు, వాటర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా తిప్పర్తి మండల కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాంటి సీపీఐ(ఎం) పార్టీ తరపునుండి పోటీ చేసిన తనకు ప్రజా సేవ చేయడం కోసం అధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి, సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్యం బిక్షం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భీమిరెడ్డి సీతారాం రెడ్డి, మాడుగులపల్లి సహాయ కార్యదర్శి శ్రీకర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగోని గణేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు గండమల్ల రాములు, ఆకిటి లింగయ్య, పరశురాములు మల్లారెడ్డి శంకర్, కృష్ణయ్య మాధవ్, చిట్టి అశోక్ రెడ్డి, రొట్టెల జానయ్య పేరం లింగయ్య, జేరిపోతుల జానయ్య కాశి రాములు, ఐద్వ తిప్పర్తి మండల నాయకురాలు జంజరాల ఉమా భార్గవి, డివైఎఫ్ఐ నాయకులు దొంగరి నవీన్, సలీంద్ర, సంతోష, పద్మ రమ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బాసటగా బీఆర్ఎస్ ప్రభుత్వం

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

రైతులకు బాసగా తెలంగాణం ప్రభుత్వం నిలిచిందని బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంగెం, వర్కట్ పల్లి,గోకారం, జాలుకాల్వ , నెమలి కాల్వ, గొల్నేపల్లి, నాగారం, లింగరాజు పల్లి గ్రామాలలో సోమవారం లోతుకుంట, నరసాయ గూడెం, అరూర్, గురునాథ్ పల్లి,వెంకటాపురం, వేములకొండ, ముద్దాపురం, చిత్తపురం, గోపారాజు పల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డుషోలలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని,ప్రతి పక్షాలు వారు చెప్పే కళ్ల బొల్లి మాటలను నమ్మొద్దన్నారు. తెలంగాణ సమయంలో సబ్బండ వర్గాల ప్రజల అభువృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం 24 గంటల విద్యుత్, రైతు బంధు,రాయితీ భీమా లాంటి పథకాలు అందజేస్తూ రైతులకు బాసటగా నిలిచాటరని తెలిపారు. ఎన్నికల్లో కారు గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గోల్లేపెల్లి లో వివిధ గ్రామంలో వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే సమక్షంలోబీఆర్ఎస్‌లో చేరారు. లో ఈ కార్యక్రమంలో కొలుపుల అమరేందర్,పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి,వంగాల వెంకన్న, సురకంటి వెంకట్ రెడ్డి,పనుమటి మమత నరేందర్ రెడ్డి,తుమ్మల వెంకట్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి, మొగుళ్ల



శ్రీనివాస్, కునపురి కవిత,చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సామ రాం రెడ్డి, కీసరి రాం రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, చిట్టెడి వెంకట్ రాం రెడ్డి, మర్రి వెంకటేశం,కోడితాల నాగరాజు, ఆవుల నర్సింహ ,సోలిపురం సాగర్ రెడ్డి,మాద శంకర్,తుమ్మల సంతోష్, బోడ లక్ష్మీ బాలయ్య, ఆకుల వెంకన్న వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

# కార్పొరేట్ పార్టీలను ఓడించండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-బీబీనగర్



కార్పొరేట్ పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, సమగ్ర అభివృద్ధి జరగాలంటే పీడిత ప్రజలకు గొంతుకైన సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజల పక్షాన ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. అసెంబ్లీకి పంపించడం ద్వారా ప్రజలకు పోరాటాలకు మరింత బలం చేకూరుతుందని తద్వారా అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలతో పాటు చట్టసభల్లో కూడా పోరాటం చేసే హక్కుల సాధించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. వామపక్ష ,ప్రజాతంత్ర, లౌకిక, సామాజికంగా పోరాడే శక్తులను బలపరచండి. బీజేపీదాని మిత్రులను ఓడించండి అనే నినాదాలతో పోటీ చేసిందన్నారు. నాడు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డమీద ఎర్రజెండా నాయకత్వంలో అనేక ప్రజాపోరాటాలు నిర్మిస్తున్నామని విజయాలు సాధిస్తున్నామని పోరాటంలో ఊపిరిగా, ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా, ఉద్యమిస్తున్నసీపీఐ(ఎం) ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సందెల రాజేష్, మాజీ మండల కార్యదర్శి బండారి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు ఉమార్, సత్యనారాయణ, రంజిత్, మాజీ మండల కమిటీ సభ్యులు హరికృష్ణ, సురేష్ ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

సీపీఐ(ఎం) కోదాడ అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మునగాల

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి మట్టిపల్లిసైదులు కోరారు. సోమవారం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులను ఆశీర్వదించాలన్నారు. అవకాశవాద రాజ కీయాలకు, డబ్బు రాజకీయాలకు, పాల్పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరం తరం పోరాటం చేస్తున్న తనను గెలిస్తే నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అ భివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఎంతో అవసరమని గుర్తుచేశారు.తాను అసెంబ్లీకి ఎన్నికైతే కార్మికుల. రైతు ల, వ్యవసాయ కార్మికుల,మహిళల, వృత్తిదారుల,విద్యార్థి. యువజనుల, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించే తనకు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు వీరబోయిన



వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారా యణ, మిట్టగణుపుల ముత్యాలు,పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండలకమిటీ సభ్యులు షేక్‌సైదా, బచ్చలకూర స్వరాజ్యం, తుమ్మ సతీష్, వెంపటి వీరబ్రహ్మం, పాల్గొన్నారు.

# మట్టిపల్లి సైదులును గెలిపించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) కోదాడ అభ్యర్థి మట్టిపల్లి సైదులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని సుందరయ్య భవన్‌లో మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీలను ఎన్నికల్లో ఓడించాలని కోరారు.ఎన్నికలకు ముందు ఆ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శి ంచారు.ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే చట్ట సభల్లోకి సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపించాలన్నారు.డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మొద్దని హెచ్చరించారు. చట్టసభల్లో కమ్యూ నిస్టులు ఉంటేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. శాసనసభలో కమ్యూనిస్టులు లేని కారణంగా



కార్మికుల,రైతుల, వ్యవసాయ, కార్మికుల,మహిళల,ఉద్యోగ, నిరుద్యోగ యువతి,యువకుల, విద్యార్థుల, చేతివృత్తిదారుల, దళిత,గిరిజన, మైనార్టీ ప్రజల సమస్యలు చర్చకు రావడం లేదన్నారు.ప్రజా ఉద్యమాల రథసారథి అయిన మట్టిపల్లి సైదులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బుర్రి శ్రీరాములు, పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి కొండారెడ్డి, రేఖ లింగయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, జ్యోతి, సతీష్, గోపయ్య, ఉపేంద్ర, ఆరే రామకృష్ణారెడ్డి,నందిగామ సైదులు పాల్గొన్నారు.



# కూసుకుంట్లను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీలోని 20వ వార్డు కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారిగడ్డలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభాకర్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్లా, చోటేబాయి, సాయి, జమిల్, సునీల్, జానీబాయి పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజలకు కాంగ్రెస్‌తోనే న్యాయం

• కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భువనగిరి



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహి ంచినారు. సందర్భంగా గ్రామంలో ఆయనకు జిల్లా నాయకులు పొట్టోళ్ళా శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రెండు పర్యాయాలు అధికారానికి వచ్చి ప్రజలకు మెండి చేయి చూపించి మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యమైన హామీలు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని అన్నారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అధికారులకు రాగానే అమలు చేస్తామని చెప్పారు. ఒక్కసారి అవకాశం ఇస్తే భువనగిరిని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ రక్తం స్వప్న కృష్ణ, ఉపసర్పంచ్ అంబటి చంద్రకళ చంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్,సుర్వి వేణు గౌడ్, సతీష్ నాయక్, రాములు నాయక్, బండారి కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులకు కొలతలతో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు కొలతలతో సంబంధం లేకుండా కూలి ఇవ్వాలని రెండు వందల రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామని సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. మండలంలోని రామలింగంపల్లి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. పేద ప్రజల పక్షాన ఉద్యమాలు చేసి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజు కనీస కూలి 600 రూపాయలకు పెంచి, చట్టంలో ఉన్న వాటిని పని ప్రదేశంలో కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజల కోసం అధికారంలో ఉన్నా లేకున్నా సీపీఐ(ఎం) నిరంతరం పనిచేస్తుందని, ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు.కృష్ణారెడ్డి జగన్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు

● బూడిద భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని ఆలేరు మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. ఆలేరు పట్టణంలో కేజీఎన్ గార్డెన్ ఆవరణలోసోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత, ఉద్యమ రథసారథి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిల్పారన్నారు.టీఎస్ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి తన సభ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. శాసన సభ్యురాలు గొంగిడి. సునీత మహేందర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాల న్నారు. ఈ సమావేశంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల. శ్రీకర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, పుట్ట. మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.సోమవారం బొమ్మలరామారం మండలం గోవింద్ తండా నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ సక్రి హనుమంత్ నాయక్, గ్రామ యువతకు,గ్రామ పెద్దలకు, బీర్ల ఐలయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు దొంగ హామీలతో కాలాన్ని వెళ్లదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధీరావత్ రాజేష్ నాయక్, హర్యానాయక్, పాండు, రమేష్, ప్రవీణ్, నవీన్, బాల్ నాయక్, శంకర్, లింగా నాయక్, అనిల్, సీతారాం, లక్కారం, పాచ్యానాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-అడ్డగూడూర్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే తుంగతుర్తి అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి సుందర్ అన్నారు. ఆదివారం మండలంలోని వెల్దేవి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజా సంక్షేమ పథకాలతోపాటు ఎన్నికల మ్యానిఫెస్టో లో హామీల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు కడారి సైదులు , ఉప సర్పంచ్ రామచంద్రు , గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం సోమయ్య , వార్డు సభ్యులు సిహెచ్ జగన్ , మండల నాయకులు నిమ్మల సత్తయ్య , పిల్లి గంగయ్య , మంటి పెల్లి లింగయ్య పాల్గొన్నారు.

## గొంగిడి సునీత గెలుపు కోసం సిద్దులగుట్టలో పూజలు

నవతెలంగాణ-రాజాపేట

దీపావళి పర్వదిన శుభ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలవాలని సిద్దిలగుట్ట శ్రీ సిద్దేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం రాజాపేట మండలం రఘునాథపురం బిఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు గౌడ్ మాజీ సర్పంచ్ రామిల్ల నరేందర్ సీనియర్ నాయకులు కటకం నాగభూషణ్ ఆలేరు నియోజకవర్గ యువజన నాయకులు దొంకెన మహేందర్ గౌడ్, కొమ్మగాని రాజు గౌడ్ సీసా శ్రీనివాస్ గౌడ్ మిట్ట కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథపిల్లలతో దీపావళి సంబరాలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో వేబర్ హోం అనాధ పిల్లల స్కూల్లో చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.దేవేందర్ పిల్లలతో కలిసి ఆదివారం టపాకాయలు కాల్చారు. స్వీట్లు తినిపించి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వేబర్ హోం వ్యవస్థాపకులు జ్యోతి కోటేశ్వరరావు,పాఠశాల ప్రిన్సిపాల్ స్టీఫెన్,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో హరిశంకర్‌గౌడ్ చేరిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్




రాష్ట్ర ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, సుధాగాని ఫౌండేషన్ చైర్మెన్ సుదగాని హరిశంకర్ గౌడ్ , యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ. పల్లెపాటి, సత్యనారాయణ హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు .కేటీఆర్ సాదరణంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- వలిగొండ

వలిగొండ పట్టణంలోని కుంభం నివాసంలో సోమవారం యువకులు కాంగ్రెస్‌లో చేరారు.. వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన వార్డు మెంబర్ చిన్నరాజు, యూత్ అధ్యక్షులు సతీశ్ లతో పాటు 50 మంది యువకులు, వేములకొండ గ్రామం నుండి 20 మంది యువకులు, అరూర్ గ్రామం నుండి 10 మంది, వలిగొండ పట్టణంలోని 40 మంది యువకులు, పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లి గ్రామం నుండి 50 మంది చేరారు.చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి పనిచేసి, ప్రతి ఓటరును పలకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**భువనగిరిరూరల్:** భువనగిరి మండలం చందుపట్ల గ్రామ గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షులు చిన్నం బాలేశ్వర్ సోమవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటుగా చేరిన వారిలో చిన్నం ఉప్పలయ్య, కంకల మధు, కంకల లింగస్వామి, జమ్ముల నాగరాజు, పిట్టల శివ కుమార్ లు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



నవ తెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన నల్ల బాలకృష్ణ ఇటీవల విద్యుద్ఘాతానికి గురయ్యారు. అతని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సోమవారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన రాజేశ్‌ఖన్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామానికి చెందిన మహంకాళి రాజేష్ ఖన్నా మునుగోడు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి,కాంగ్రెస్ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు.కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి పనిచేస్తున్న వారికి అవకాశాలు కల్పిస్తారేలని మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నానని మహంకాళి రాజేష్ ఖన్నా తెలిపారు. పాల్వాయి స్రవంతి రెడ్డి బీఆర్ఎస్ లో చేరిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరు రాజీనామాల పర్వం కొనసాగుతోంది.

## యాదాసు యాదయ్య బహిష్కరణ

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామ సీపీఐ(ఎం) పార్టీ నాయకులు యాదాసు యాదయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ మునిపంపుల శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాదాసు యాదయ్యను గౌరవించి, అనేక పదవులు కల్పించినా ఆయన అవకాశవాదంగా వ్యవహరిస్తూ ఉద్యమానికి నష్టం కలిగిస్తూ పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామ శాఖ నాయకత్వం సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. ఇక నుంచి యాదాసు యాదయ్యకు సీపీఐ(ఎం)కి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

## సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహని గెలిపించాలని భువనగిరి పట్టణంలో తొమ్మిదో వార్డు రామ్ నగర్ లో ప్రచారం చేశారు. ప్రజా ఉద్యమాలు నిర్మించిన వ్యక్తి అసెంబ్లీలో బడుగు బలహీన వర్గాల సమస్యల గురించి మాట్లాడానికి ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిని అసెంబ్లీకి పంపించాలన్నారు. ప్రజల మన సమస్యలు తీర్చాలంటే కొండమడుగు నరసింహ గుర్తు సిపిఐఎం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బండ ఎల్లయ్య, బూస కృష్ణ, ఎనబోయిన లింగమూర్తి, దండి శ్రీనివాస్, కల్ల మల్లేశం, యాకమ్మ పద్మ పాల్గొన్నారు.



## కేసీఆర్‌తోనే ప్రజల సంక్షేమం

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు సంక్షేమం పొందుతూ సౌభాగ్యంగా ఉంటారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని సూరారం, బాచుప్పల, తుర్కపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వల్లనే వ్యవసాయం బాగు పడిందని, రైతులు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం చేరిందని ఆయన అన్నారు. మూడవసారి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని, కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, సర్పంచులు బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి, పోలబోయిన అండాలు, సోమయ్య ఎంపిటిసి దోమల సతీష్, నాయకులు తదితరులు ఉన్నారు

## అర్థ వెంకట్ రెడ్డి పాదయాత్ర



నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చౌటుప్పల్‌మండలం పెద్దకొండూరు నుంచి చిన్నకొండూరు, చౌటుప్పల్, లక్కారం, ధర్మోజిగూడెంగేట్ ఎల్లంబాయి, కొయ్యలగూడెం, దేవలమ్మ నాగారం, పీపల్ పహడ్ మీదుగా అల్లాపురం శ్రీ సరళ మైసమ్మ దేవాలయం వరకు 25 కిలోమీటర్ల మేర కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అర్థ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అర్థ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజన్న అంటే నేనున్నానని పలికే మనసత్వం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని తెలిపారు. చౌటుప్పల్ లో రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద చౌటుప్పల్ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి పాదయాత్ర బృందాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. దేవాలయంలో 116 కొబ్బరికాయలు కొట్టామని చెప్పారు.పాదయాత్రలో పెద్ద కొండూరు ఎంపిటిసి బద్దం కొండల్ రెడ్డి,యాస నరసింహారెడ్డి గూడూరు నవీన్ రెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి,బద్దం బాలవర్ధన్ రెడ్డిల బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ రీజియన్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

# పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**



భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి, అనాజిపురం, చీమల కొండూరు గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో యర్రంబెల్లి గ్రామం నుండ సైరెడ్డి సుదర్శన్ రెడ్డి, పోతుల భాను యాదవ్, గడ్డల నరేష్ యాదవ్, సిరికొండ శ్రీకాంత్ రెడ్డి, కలకొండ రమేష్, గొర్ల వెంకటేష్, గొర్ల పరమేష్, గడ్డల శ్రీకాంత్, నాలపట్ల రాజశేఖర్, గడ్డల నాగరాజు, గొర్ల మల్లేష్, సిరికొండ శీను, బొడిగె అశోక్, నాలపట్ల యశ్వంత్, గొర్ల మహేష్, గొర్ల మల్లేష్, ఫతేపూర్ రాజు, గడ్డల రమేష్, గొర్ల చెంబు లింగం, గొర్ల అనిల్ , గొర్ల రాములు, గొర్ల పవన్ , గొర్ల శివ, నారపట్ల కార్తీక్, అనపర్తి ప్రమోద్, గొర్ల భాను జంగం లోకేష్ పోతుల బాలకృష్ణ గొర్ల గణేష్ కొండపర్తి మహేష్ చారి లు ఉండగా, అనాజిపురం గ్రామం నుండ ఆకుల గణేష్, రాయపురం శ్రీధర్, రాయపురం శ్రీకాంత్, రాయపురం పవన్ గుంజ సాయి అంగడి చిరంజీవి ఏదునూరి సాయి వరికుప్పల అజయ్ పల్లపు నాగరాజు అలకుంట్ల అన్వేష్ గుంజ చందు ఆకుల వంశీ కూతాటి రాము నానం పురం బృత్వి శ్రీరాం సాయి చరణ్ జోగు కిరణ్ గుంజ సంజీవ గుంజ మల్లేష్ శ్రీరామ్ సాయి వంశీ చేగురి వేణు బోల్లేపల్లి చిట్టిబాబు బొల్లేపల్లి నవీన్ బోల్లేపల్లి ప్రవీణ్ , చీమలకొండూరు గ్రామం నుండి కావలి బలరాం, వడ్డబోయిన రాజు కడగంచి అనిల్ మంగ ప్రశాంత్ మంగ సంజయ్, రావుల సాయి, బిట్కూరి రావుల నరసింహ కావలి భాను ప్రకాష్ అంగడి సాయి రాచమల్ల భాను మిర్యాల శ్రీకాంత్ అంగడి ఉదయ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్ , జిల్లా నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, గోద శ్రీనువాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ అబ్బగాని వెంకట్ గౌడ్, పుట్ట వీరేష్ యదవ్ , కేతావత్ మహేందర్ నాయక్, గాదె ఆంజనేయులు, చీర్ల ఐలయ్య, విశ్వజిత్ ఠాకూర్ సింగ్, పెద్దింటి నరసింహారెడ్డి ,బాత్కా అశోక్ , నల్లమాస రాజు, ఆటిపాముల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో ...
# 73 నామినేషన్లు తిరస్కరణ

మొదటిపేజీ తరువాయి...

తిరస్కరించారు. అత్యధికంగా మిర్యాలగూడలో 12 నామినేషన్లు తిరస్కరణకు గురి అయ్యాయి. దేవరకొండలో ఐదు నల్గొండలో మూడు నాగార్జునసాగర్ లో ఏడు నకిరేకల్ 2 మునుగోడులో ఒకటి నామినేషన్లు తిరస్కరించారు. ఈనెల 15 వరకు నామినేషన్ లో ఉపసంహరణకు గడువు ఉంది.

**నల్గొండ జిల్లాలో 30 నామినేషన్లు తిరస్కరణ**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో సోమవారం స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య పర్యవేక్షణలో నామినేషన్ల పరిశీలనలో 12మంది అభ్యర్థుల నామినేషన్ వివిధ కారణాలతో తిరస్కారానికి గురయ్యాయి. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం నుండి సుమారు 45మంది 79 నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉండగా బిఎస్పి అభ్యర్థి డాక్టర్ జె. రాజు, మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, బిఎల్ఆర్ సతీమణి ల నామినేషన్ పత్రాలపై సంతకాలు లేకుండా, సక్రమంగా రాయని, ప్రతిపాదకులు ఒకరే ఉండటం కారణంగా తిరస్కారానికి గురయ్యాయి. 33 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సక్రమైనవని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య పేర్కొన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్ తనిఖీ చేశారు. సక్రమంగా ఉన్నాయన్న వాటిలో బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు, బత్తుల లక్ష్మారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, బిజెపి అభ్యర్థి సాధినేని శ్రీనివాస్ రావులున్నారు. దేవరకొండ (ఎస్ టి) నియోజకవర్గంలో 5 నామినేషన్లు రిజెక్ట్ చేశారు. నామినేషన్లు చివరినాటికి 18 మంది అభ్యర్థులు 34 సెట్లు నామినేషన్లు వేశారు .సోమవారం చేపట్టిన స్క్రూట్ని లో డమ్మీగా వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ శ్యామల, గణ సురక్ష పార్టీ అభ్యర్థి నేనా వత్ నరేష్, జన శంకరవం పార్టీకి చెందిన అభ్యర్థి వర్త్య బాలు ,స్వతంత్ర అభ్యర్థి తేజావత్ తిరుపతి ,యోగ తులసి పార్టీ అభ్యర్థి రూడావత్ హరి నామినేషన్లు తిరస్కరించారు. ఈ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలలో వివిధ రకాల సమాచారం ఇవ్వకపోవడం ,నామినేషన్ పత్రాలు సక్రమంగా పూర్తి చేయనందున తిరస్కరించారు.

**సూర్యాపేట జిల్లాలో...జిల్లాలో 30 నామినేషన్లు (స్క్రూటిని లో) తిరస్కరణ, 124 నామినేషన్లు చెల్లుబాటు....**

జిల్లాలో ఈ నెల 3 నుండి 10 వరకు 154 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా 30 నామినేషన్లు (స్క్రూటినిలో) తిరస్కరించ బడ్డాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. హుజూర్ నగర్ నియోజక వర్గం నుండి 40 అభ్యర్థులకు గాను 5 తిరస్కరణ 35 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని తెలిపారు. కోదాడ నియోజక వర్గం నుండి 39 అభ్యర్థులకు గాను 3 తిరస్కరణ 36 మంది నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని , సూర్యాపేట నియోజక వర్గం నుండి 42 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 10 తిరస్కరణ 32 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో 33 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 12 తిరస్కరణ 21 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అన్నారు. జిల్లాలో మొత్తం 154 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 30 నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని అలాగే 124 అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటులో ఉన్నాయని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు.

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 13 నామినేషన్ల తిరస్కరణ.**

భువనగిరి నియోజకవర్గంలో నలుగురు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి అభ్యర్థులు కందాల మహిపాల్ రెడ్డి తెలంగాణ రిపబ్లిక్ పార్టీ, ఉప్పల జహంగీర్ బహుజన సమాజ్వాద్ పార్టీ, ఎన్ కిరణ్ కుమార్ స్వతంత్ర, బండారు లింగం గౌడ్ స్వతంత్ర అభ్యర్థులు తిరస్కరణకు గురయ్యారు. ఆలేరు నియోజకవర్గంలో 9 మంది తిరస్కరణకు గురయ్యారు. అభ్యర్థులు బీర్ల అనిత కాంగ్రెస్, కుడుదుల నగేష్ కాంగ్రెస్, గంధ మల్ల లింగస్వామి స్వతంత్ర, గొంగిడి మహేందర్ రెడ్డి టిఆర్ఎస్, ఆరుట్ల వేణుగోపాలాచారి నవభారత్ సేవా పార్టీ, కొత్త కృష్ణ నవరాంగ్ కాంగ్రెస్, గజ్జల మైసమ్మ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఆల్ ఇండియా, బానోత్ వెంకటేష్ స్వతంత్ర, బోదాస్ మహేష్ స్వతంత్ర అభ్యర్థులను వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యారు.

# బరిలో బడా నేతలు...

మొదటిపేజీ తరువాయి...

నెలకొనుంది. బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేలుగా ఉన్న సిట్టింగ్‌లే బరిలో ఉన్నారు. ఇందులో సూర్యాపేట నుంచి మంత్రి జగదీశ్ రెడ్డి, కాంగ్రెస్ తరపున మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రధానంగా పోటీపడుతున్నారు. వీరిద్దరి నడుమ హోరాహోరీగా పోరు జరగనుంది. నల్గొండలో సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ,కాంగ్రెస్ అగ్రనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) తరుపున ముది రెడ్డి సుధాకర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. ముగ్గురు కూడా జనాకర్షణ నేతలు కావడంతో పోరు రసవత్తరంగా మారింది. మిర్యాలగూడలో సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, సీపీఐ(ఎం) తరపున ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి ,కాంగ్రెస్ తరపున సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి పోడుపడుతున్నారు. జూలకంటి రంగారెడ్డికి 15 ఏండ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో పాటు నియోజవర్గ సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్నారు. 10 ఏండ్లుగా ఎమ్మెల్యే ఉన్న భాస్కరరావు పై వ్యతిరేకత ఉన్నప్పటికీ ఎన్నికల వ్యూహ కర్తగా పేరు ఉన్నది. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్న బత్తుల లక్ష్మారెడ్డి పోటీలో ఉండటం వల్ల ముగ్గురు మధ్య తీవ్ర పోటీ నెలకొంది. నువ్వా నేనా అనే రీతిలో పోటీపడుతున్నారు. భువనగిరి, హుజూర్ నగర్, నకిరేకల్,కోదాడలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం) మధ్య పోటీ తీవ్రంగా నెలకొంది.

**జిల్లాలో ముఖ్యమంత్రి అగ్ర నేతల సందడి**

ఎన్నికలకు ఇంకా 14 రోజులే మిగిలి ఉండడంతో ఉమ్మడి జిల్లాలో ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. మరో మరో జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నారు. నల్గొండ, మునుగోడు, ఆలేరు, నకిరేకల్ నాగార్జునసాగర్ నియోజవర్గాలలో జరిగే బహిరంగ సభల్లో పాల్గొనున్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించనున్నారు. కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ,కర్ణాటక నేతలు జిల్లాలో బస్సు యాత్ర చేపట్టనున్నారు. సీపీఐ(ఎం) తరపున పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్ మిర్యాలగూడ తో పాటు మరికొన్ని నియోజకవర్గాలలో పర్యటించనున్నట్టు సమాచారం. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హుజూర్‌నగర్ ,కోదాడ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఉమ్మడి జిల్లాలో రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. బీజేపీ కేంద్ర మంత్రులు సూర్యాపేట, నల్గొండ, భువనగిరి నియోజవర్గ కేంద్రాల్లో ప్రచారానికి రానున్నట్టు సమాచారం. మిగిలిన రోజుల్లో అగ్ర నేతలతో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్నికల సందడి నెలకొనుంది.

# నేను లోకల్..నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి

మొదటిపేజీ తరువాయి...

వారిని గెలిపిస్తే.. చివరి బెంచీలో కూర్చుంటారని అదే నన్ను గెలిపిస్తే ముందు బెంచీలో కూర్చొని ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశముంటుందన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్లి నిధులు మంజూరు చేయించే సత్తా ఉందని ఒకసారి అవకాశం కల్పించి ఆదరించాలని కోరారు. నియోజవర్గ గౌరవాన్ని పెంచుతానని చెప్పారు. 'మీ వాడిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలి' అని కోరారు. రైతు బజార్ ఇండోర్ స్టేడియం తానే మంజూరు చేయించానని, తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశు రాములు, వధూద్, పల్లా బిక్షం, దేవయ్య, శివ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్**



పేద ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అండగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో బీర్ల అనిత తన పిల్లలతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనేక గ్రామాలలో వాటర్ ఫిల్టర్లు ఏర్పాట్లు, ఇంటింటికి క్యాన్లు పంపిణీ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత అంబులెన్సులు వంటి అనేక సేవా కార్యక్రమాలు చేసిన బీర్ల ఐలయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి విజయ వీరయ్య, మాజీ సర్పంచ్ మంగ సరిత సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస్, గోపి శ్రీనివాస్, శిఖ అరవింద్, ఎర్ర లావణ్య, ఎర్ర సుజాత పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులను గెలిపించండి

- కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు సీపీఐ(ఎం) మద్దతు
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు.సోమవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో మునుగోడు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి ని గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుట్టపాక గ్రామం ఎర్రజెండాకు పుట్టినిల్లు అన్నారు.ఎర్ర జెండా పుట్టినప్పటినుంచి పేద ప్రజల కోసం నికరంగా నిలబడి కూలి రేట్ల పెంపు,రైతాంగ,కార్మిక వర్గ ప్రజల కోసం నిజాయితీగా పోరాడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలన్నీ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చినవే అన్నారు. కమ్యూనిస్టులు పోరాటాలు చేయడం వల్లే గీత, నేత కార్మికుల పెన్షన్ పథకం వచ్చిందన్నారు. పోరాటం ఫలితంగానే యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మునుగోడులో పోటీ చేసిన బూర్జువా పార్టీల వారికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు.పీర్ల పండుగప్పుడు దూల ఆడినట్లే ఎన్నికలు వచ్చినప్పుడు బూర్జువ పార్టీల వ్యక్తులు డబ్బుల సంచులతో వచ్చి ప్రజలను మోసం గెలవడం, ప్రజలకు చెందాల్సిన కోట్ల రూపాయల ఆస్తులను కొల్లగొట్టడం వీరికి వెన్నతో పెట్టిన విద్యన్నారు. చట్టసభల్లో పేదల గురించి మాట్లాడే వారే కరువయ్యారన్నారు. పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతారన్నారు. సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గం అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి 40 ఏండ్లుగా నిస్వార్థంగా ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకుడన్నారు. నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తో సీపీఐ ఎన్నికల అవగాహన కుదుర్చుకున్నప్పటికీ వామపక్ష ఐక్యతను చాటేందుకు ఖమ్మం జిల్లా కొత్తగూడెం అభ్యర్థి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు అక్కడ ఉన్న సీపీఐ(ఎం) ఓట్లను వేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. మునుగోడు లో సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డికి ఇక్కడ ఉన్న సీపీఐ, వామపక్ష,అభ్యుదయ వాదులందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి,ఆ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సీనియర్ నాయకులు సురకంటి శ్రీనివాస్ రెడ్డి, దొంతగోని పెద్దులు, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,గుంటోజు శ్రీనివాసచారి,ఎండి పాషా, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిట్ట రాములు,పార్టీ మండల కార్యదర్శి గోడ యాదిరెడ్డి, నాయకులు బండారి నరసింహ,చీరిక సంజీవరెడ్డి, వర్కాల చంద్రశేఖర్,కేసిరెడ్డి యాదవ రెడ్డి, చింతకాయల నరసింహ,ఉప్పలపల్లి బాలకృష్ణ,దొంతగాని అమరేందర్,జనిగల నరసింహ,గంగాదేవి సైదులు,పిట్ట రామచంద్రం, గాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్లాంటులో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు

నవతెలంగాణ-దామరచర్ల

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం భాస్కరరావు అన్నారు. దామరచర్ల మండలంలోని పుట్టడగడ్డ, తూర్పు తండా, పడమటి తండా, తిమ్మాపురం, గాంధీనగర్, కల్లేపల్లి గ్రామాలలో సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అతిపెద్ద పవర్ ప్లాంట్‌ను ఇక్కడ ఏర్పాటుకు తాను ఎంతగానో కృషి చేసినట్లు చెప్పారు. దీంతో ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ ప్లాంటు కింద భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించడంతో పాటూ జాబ్ కార్డులు కూడా ఇప్పించినట్లు చెప్పారు. ఈ నెల జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరూ కారు గుర్తు పై ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య ,వైస్ చైర్మన్ విరకోటిరెడ్డి ,జెడ్పిటిసి లలితా హతిరామ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ అభ్యర్థి మల్లులక్ష్మిని గెలిపించాలి

- ఆపార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



నిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలపరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలు అమలుచేయవన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభల్లోకి పార్టీ అభ్యర్థులను పంపించాలని పిలుపునిచ్చారు.డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారథులైన మల్లు లక్ష్మీ గెలిపించాలని కోరారు.చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజాసమస్యలు పరిష్కారమవు తాయన్నారు.శాసనసభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికులు, రైతుల, వ్యవసాయ మహిళలు, ఉద్యోగ, నిరుద్యోగ యువతి కార్మికుల, యువకుల, విద్యార్థుల చేతి వృత్తిదారుల, దళిత, గిరిజన, మైనార్టీల సమస్యలు చర్చకు రావడం లేదన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, మాజీ సర్పంచ్ రాసమల రామస్వామి దోసపాటి భిక్షం,అంబటిభిక్షం,బొల్లిపల్లి శ్రీనివాస్,మీసాల మట్టయ్య, మై బెల్లి, యానాల సోమయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,గూడెపు లక్ష్మయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌రెడ్డి, మల్లు స్వరాజ్యం వారసురాలిగా నన్ను గెలిపించండి

- సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-పాలకవీడు



తాను భీంరెడ్డి, మల్లు స్వరాజ్యం వారసురాలిగా మీ ముందుకొస్తున్నానని, తనను గెలిపించాలని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుడుగుంట్లపాలెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం ఆ పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. భూమి కోసం,భుక్తి కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం నాడు నిజాం నిరంకుశ పరిపాలకు వ్యతిరేకంగా, జాగీర్దార్ల, జమీందారుల అకృత్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో, విరోచితమైన పాత్రను నిర్వహించి వారి కబంధహస్తాల నుండి ప్రజలను విముక్తి చేసిన, భీమ్‌రెడ్డి, మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి వారసురాలుగా తాను ఎర్రజెండా చేతబట్టి సుత్తికొడవలి నక్షత్రం గుర్తుతో మీ ముందుకొస్తున్నానని,తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకవిధానాలను అవలంబిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి దేశంలో కులం పేరుతో మతం పేరుతో దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి తన పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు.రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రంలో వచ్చి, అవినీతి కుటుంబ పాలన చేస్తుందన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థిగా తనను ఎన్నికల్లో ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మట్టిపల్లి సైదులు,మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, తురకలోట వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గొడ్డేటి అక్కులు, కళావతి, పిచ్చమ్మ, ప్రమీల, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో జోరుగా చేరికలు

- ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి



కాంగ్రెస్‌లో చేరికలు జోరు ఊపందుకుందని, బీఆర్ఎస్, బీజేపీలను వీడి కాంగ్రెస్‌లో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల అంజయ్య కార్యదర్శి చిన్న లచ్చి లింగస్వామి తో పాటు 30 మంది కార్యకర్తలు, బీజేపీనుంచి 15 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అనిల్ కుమార్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. వారంతా మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు.తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ కోర్ కమిటీ నాయకులు భూపాల్ రెడ్డి గ్రామ సర్పంచ్‌అధ్యక్షుడు చినలక్ష్మి లింగస్వామి,, గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల నరసింహ కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు ఎలకరాజు వెంకటయ్య, సుక్కారెడ్డి, పగడాల యాదగిరి, ఐలయ్య, బాలస్వామి ,యాదయ్య పాల్గొన్నారు.

# కోడ్ ఉల్లంఘనలు ఉంటే ఫిర్యాదు చేయండి

- జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి. కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘనల ఫిర్యాదులు ఉంటే భారత ఎన్నికల సంఘం నియమించిన కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులకు తెలుపవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు..**

దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు ఆర్.కన్నన్, 8712200653,(విజయ విహార్ అతిథి గృహం,నాగార్జున సాగర్), అదే విధంగా మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాలకు సంబంధించి చంపావత్, పరిశీలకులు అవినాష్ 8143550654, (విజయ విహార్ అతిథి గృహం,నాగార్జున సాగర్),మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు కె. బాలసు బ్రహ్మణ్యం, 8143880655 కు(క్యాంప్ అతిథి గృహం, నార్కట్ పల్లి) నేరుగా గాని,ఫోన్ లో గాని తెలుపవచ్చని తెలిపారు.

**వ్యయ పరిశీలకులు..**

దేవరకొండ, మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గాల కు సంబంధించి వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి, నంబర్ 81438 80650, (ఆర్అండ్ బి అతిథి గృహం,దేవరకొండ), నాగార్జునయ సాగర్, మిర్యాలగూడకు డి.ఎం. నిమ్మే, నంబర్ 89770 54651,( హెచ్ఎండబ్ల్యూఎస్ అతిథి గృహం, రంగా రెడ్డి గూడెం, గుడిపల్లి మండలం) నల్లగొండ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గం లకు సంబంధించి సంతోష్ కుమార్,నంబర్ 8712180652 (ఫారెస్ట్ గెస్ట్ హౌజ్ బి టి ఎస్ , నల్గొండ) కు ఎన్నికల వ్యయం సంబంధించి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

**పోలీస్ పరిశీలకులు..**



నల్లగొండ, మునుగోడ్, నకిరేకల్ నియోజకవర్గాలకు సంబంధించి పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా, నంబర్ 8143880657,( పోలీస్ గెస్ట్ హౌజ్,నల్గొండ), దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి వినీత్ ఖన్నాయ 8143780 656 నంబర్ కు విజయ విహార్ అతిథి గృహం, నాగార్జున సాగర్) ఫిర్యాదులు తెలుప వచ్చని ఆయన పేర్కొన్నారు.

**వేతనంతో కూడిన సెలవు**

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు నవంబర్ 30 న పోలింగ్ రోజున నెగోషియేట్ బుల్ ఇన్సు మెంట్ ఆక్ట్ 1881 కింద్ర వేతనంతో కూడిన ప్రభుత్వ సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్‌కు ఎన్నికల సిబ్బంది ఏర్పాటు చేసేందుకు గాను పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, కళాశాలలకు నవంబర్ 29న కూడా వేతనంతో కూడిన సెలవు ప్రకటించారు.

## సోనియా గాంధీ అనుకుంటే సీఎం నేనే

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**



నెల రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది. సోనియాగాంధీ అనుకుంటే నేను కూడా సీఎం అవుతానని ఎంపీ, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ, మండలంలోని కంచనపల్లి, దీపకుంట, రాములబండ తదితర గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నియంత పాలన అంతం అవుతుందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు అమలు పచ్చి బూటకమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలన్నింటినీ అమలు చేసి తీరుతామన్నారు. గుంటలు పడ్డ రోడ్డుకు మట్టి పోసిన దిక్కులేదు. తనకు రాజకీయ నిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని ఎప్పటికీ మర్చిపోను అని మరోసారి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను ఏ స్థాయిలో ఉన్న నల్లగొండ అభివృద్దే నా ప్రధాన ధ్యేయం అని తెలిపారు. ప్రతి పేదవాడికి ఇక్కడ ఇల్లు కట్టిస్తా, నల్గొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని అన్నారు.

## కృష్ణారెడ్డిపై సీబీఐ విచారణ జరపాలి

**చలమల కృష్ణారెడ్డితో ప్రాణహాని ఉందంటూ కంటతడి పెట్టిన కృష్ణ**

**నవతెలంగాణ-మునుగోడు**





బీజేపీ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని సారామతి గ్రామంలోని ఇనాంధారైన మూల స్వామికి చెందిన సుమారు 12వేల కోట్ల విలువచేసే 200 ఎకరాల భూమి తన తాత దానంగా అంబేద్కర్ సమితికి, దేవాలయంకు ఇచ్చిన భూములను సైతం తమ అనుచరులతో కలిసి కబ్జా చేసి బాధిత కుటుంబాలను వేధింపులకు గురి చేస్తున్నాడని మూల స్వామి కూతురు కొరకొప్పుల భూలక్ష్మి, ఆమెతోపాటూ తన కుమారుడు కృష్ణ ఆరోపణ చేశారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు ఏర్పాటుచేసి మాట్లాడారు. సారామతి పేటలోని ఇనాముధారైన తన తాతకు 1985లో హైకోర్టు నుండి పర్మనెంట్ చేస్తూ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. ఆ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారైన చలమల కృష్ణారెడ్డి కన్ను పడి ఆ భూమిని కబ్జా చేసేందుకు కుట్ర పండడంతో ఎదురు తిరిగిన తన ఇద్దరి కుటుంబ సభ్యులను గోరంగా హత్య చేశారని అన్నారు. తమ కుటుంబ సభ్యులను హత్య చేశారని పోలీస్ స్టేషన్లో చుట్టూ కోట్ల చుట్టూ తిరిగినా.. తమకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి విషయంలో హైకోర్టులో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై పోరాడుతున్న మాపై దాడి చేసేందుకు చలమల కృష్ణారెడ్డి ప్రధాన అర్చకుడు మూల మహేష్ ప్రత్యేక నిగా పెట్టి తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తమ గోడును వెల్లబుచ్చారు. తనను హత్య చేస్తే ఆ భూమి మీద అడిగే నాధుడే లేడని పోరాటం చేయరని ఉద్దేశంతో తమను హత్య చేయాలన్నదే లక్ష్యంగా కుట్రలు పండుతున్నారని అన్నారు. తమకు ప్రాణహాని ఉందని చలమల కృష్ణారెడ్డి నుండి తమను కాపాడాలని వేడుకున్నారు. ఈ విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం వెంటనే స్పందించి సీబీఐ విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. వారి వెంట రజిని, పద్మ ఉన్నారు.

## వీరేశంను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-నకిరేకల్**



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును గెలిపించాలని కోరుతూ మండలంలోని నోముల గ్రామంలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మ సోమయ్య, ఎంపిటిసి సామ మల్లమ్మ, మాజీ ఉపసర్పంచ్ కనుకుల అనిత శ్రీనివాసరెడ్డి, పాలెం ఉపసర్పంచ్ పి. మల్లారెడ్డి, నాయకులు నర్సింగ్ సైదమ్మ వెంకన్న, ఎరుకలి యశోద అంజయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిజిఆర్ సైన్యం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన కొండ వీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్ గౌడ్, యం.డి యూసుఫ్, రాజశేఖర్ గౌడ్, సతీష్, నక్షత్, మహేష్, సైదులు, నాగరాజు గౌడ్, శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసింది : కొండేటి

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేశానని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానన్నారు. కానీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వేముల వీరేశంకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి తనకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నువ్వా.. నేనా !

- అభ్యర్థుల హోరా హోరి ప్రచారం
- పార్టీలో చేర్చుకోవడంలో నిమగ్నమైన కాంగ్రెస్
- 2 సార్లు ప్రచారాన్ని పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి



**నవతెలంగాణ-దేవరకొండ**

దేవరకొండ నియోజకవర్గం లో ఎన్నికల సమరం రసవత్తరంగా కొనసాగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ తో పాటు నామినేషన్లు, స్క్రూటిని ముగిసింది. దేవరకొండ (ఎస్టి) రిజర్వ్ నియోజకవర్గంలో 18 మంది అభ్యర్థులు 34 నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసవరణ గడువు రేపు మూడు గంటలకు ముగియనుంది. ప్రధాన పార్టీలైన బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు గ్రామాలలో పోటాపోటీగా ప్రచారాన్ని చేపట్టారు. ప్రచారంలో బి ఆర్ఎస్ ముందంజలో ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి వివిధ పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమై ఉంది. ఇప్పటికే బి ఆర్ఎస్ నియోజకవర్గం లోని 7మండలాల లోని గ్రామాల లో రెండు విడతలగా ప్రచారం కొనసాగించింది. మూడో విడత ప్రచారాన్ని మొదలుపెట్టింది. కాంగ్రెస్ సైతం పార్టీలో చేర్చుకోవడంతోపాటు గ్రామాల్లో ప్రచారాన్ని మొదలుపెట్టింది. కానీ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నుంచి బి ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ద్వితీయ శ్రేణి నాయకులు మారు తొండడంతో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌పై వ్యతిరేకత, అసమతి తో దేవరకొండ, దిండి, చందంపేట మండలాల్లో కొంతమంది నాయకులు కారు దిగి కాంగ్రెస్ లోకి వెళ్లారు. దీంతో బిఆర్ఎస్ బలహీన పడిందనుకున్న సమయంలో గత నెల 31వ తేదీన సీఎం కేసీఆర్ దేవరకొండ పట్టణంలో ఆశీర్వాద సభకు భారీ ఎత్తున జనం తలిరావడంతో ఆ పార్టీలో గెలుపు ఉత్సాహం పెరిగింది .దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ కేతావత్ బిలియా నాయక్ ,నేనావత్ కిషన్ నాయక్, వర్త్య రమేష్ నాయక్ ,రమావత్ జగన్ లాలు, చెయ్యి వదిలి కారు ఎక్కడంతో బి ఆర్ఎస్ బలం మరింత పెరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి నేనా వత్ బాలునాయకును ఓడించాలనే కసితో ప్రచారం నిర్వహిస్తున్నారు. 2014 ఎన్నికలలో సిపిఐ తో పొత్తులో భాగంగా సిపిఐ కి టికెట్ కేటాయించడంతో బాలు నాయక్ అవకాశం కోల్పోయారు. 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ పై కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ పోటీచేసి ఓడిపోయాడు . ఓడిపోయిన సానుభూతి, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై ఉన్న వ్యతిరేకతను సానుకూలంగా మార్చుకునేందుకు కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ చేస్తున్న ప్రయత్నాలు సానుకూలంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఈనెల 10వ తేదీన బాలు నాయక్ నామినేషన్ కార్యక్రమానికి 20వేల పైగా జనం హాజరై పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు .అనంతరం జరిగిన సభలో డిసెంబర్ నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, దేవరకొండలో బాలునాయక్ గెలుపు ఖాయమని మాజీ సీఎల్పీ నాయకుడు జానారెడ్డి మాట్లాడడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహం మరింత పెరిగింది. నియోజకవర్గంలో ఎవరిని కదిలించిన, మెదిలించిన బాలు, బాలు అంటుండడంతో కాంగ్రెస్ బలం పెరిగిందని మాటలు వినపడుతున్నాయి. తామే గెలుస్తామని అత్యధిక మెజార్టీ కోసం ప్రచారం చేస్తున్నామని కాంగ్రెస్ కార్యకర్తలు దీ మా వ్యక్తం చేస్తున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైన దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీ నల్ల గాసు జాను యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, సిరందాసు కృష్ణయ్య ,పున్న వెంకటేశ్వర్లు, లతోపాటు కొంతమంది కౌన్సిలర్లు, సర్పంచులు డిండి, చందంపేట మండల ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరంతా ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కు టికెట్ ఇవ్వద్దని పార్టీ అధిష్టానం వద్ద మొరపెట్టుకున్న వీరి ఫిర్యాదులను పట్టించుకోలేదు దీంతో వారు పార్టీ మారి రవీంద్ర కుమార్ ను ఓడించాలని గట్టిపట్టుదలతో కాంగ్రెస్ ను గెలిపించేందుకు ప్రచారం చేస్తున్నారు. దీంతోపాటు 2014లో సిపిఐ నుండి గెలుపొందిన రవీంద్ర కుమార్ ఆ పార్టీకి ద్రోహం చేశాడని, పొత్తు లో భాగంగా సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా బాలు నాయక్ ను గెలిపించేందుకు కమ్యూనిస్టులు కూడా వారికి తోడయ్యారు. ప్రచారం పోరు ఊపందుకుంది. గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ,రోడ్లు, తాగునీరు, సాగు నీటి కోసం చేపడుతున్న ప్రాజెక్టుల నిర్మాణాల గురించి రవీంద్ర కుమార్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ను కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని, గత ఎన్నికల లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, స్థానిక ఎమ్మెల్యే భూ కబ్జాలకు ,ఆస్తుల సంపాదన పైనే ధ్యాస పెట్టాడని కాంగ్రెస్ ఆరోపిస్తూ ప్రచారం మొదలుపెట్టారు. ప్రచారంలో బి ఆర్ఎస్ ముందున్న, నలుగురి నాలుకలలో బాలుపేరే వినపడుతుంది. దేవరకొండ ఖిల్లా పై ఏ జెండా ఎగిరేది అనేది ఈనెల 30వ తేదీన ప్రజలు వేసే ఓటును బట్టి డిసెంబర్ 3న తేల నుంది.

# కాంగ్రెస్‌లో చేరికలు

**నవతెలంగాణ-పెద్దవూర**



నాగార్జున సాగర్ నియోజకవర్గంపెద్దవూర మండలం పులిచర్ల గ్రామ పంచాయతీ లోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు వాసుదేవుల జితేందర్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు బీజేపి మరియు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్ కుందూరు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 ఎడ్లుగా బిజెపి లో పని చేసున్న తననకు తగిన గుర్తిపంపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దవూర మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన వాసుదేవుల జితేందర్ రెడ్డి తన కార్యకర్తల 40 కుటుంబాలు బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కుమ్ములాట

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**



నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ ఏడవ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ నిమ్మల ఇందిర గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి మధ్య మాటల యుద్ధంతో కొనసాగిన రచ్చ కారు అద్దాలు పలగగొట్టేవరకు దారితీసింది. ఆదివారం జరిగిన బూత్ కమిటీ సమావేశాల్లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అంతర్గత గొడవలు కాస్త బహిర్గతం అయ్యాయి. నందికొండ బూత్ కమిటీ ఎన్నిక సమయంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, కౌన్సిలర్ ఇందిరా కుమారుడు మధ్య మాటా మాటా పెరిగడంతో వీరి మధ్య ఘర్షణకు దారి తీసింది. ఘర్షణలో 7వ వార్డు కౌన్సిలర్ ఇందిరా కారుపై బ్రహ్మానందరెడ్డి అనుచరులు దాడి చేయడంతో కారు అద్దాలు పగిలిపోయాయి. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.



## ఆదిత్య హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో ఘరానా మోసం

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

పైలాన్ కాలనీలోని బైపాస్‌లో ఉన్న ఆదిత్య హెచ్.పి పెట్రోల్ బంక్‌లో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. హెచ్.పి పెట్రోల్ బంకులో వర్కర్లు చేతివాటన్ని ప్రదర్శిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ ఆర్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం డ్యామ్ ఎస్పీఎఫ్ ఆర్.ఐ భాస్కర్ రెడ్డి ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కొట్టించడానికి వెళ్తే 650 రూపాయలకు పెట్రోల్ కొట్టమని కోరగా అందులో పనిచేసే ఇద్దరు ఒకరు సార్‌తో మాట్లాడుతుండగా మరొకరు పెట్రోల్‌ని కొట్టారు. రసిద్ ఇవ్వమని కోరగా 652 రూపాయలకు బిల్ ఇచ్చారు బిల్‌పై అనుమానం రావడంతో వర్కర్లను నిలదీయగా చూసుకోకుండా పాత రీడింగ్ పైన కొట్టామని చెప్పి తిరిగి మరల అదనంగా 200 రూపాయలకు పెట్రోల్ కొట్టారు. ఇదే తరహాలో తరచుగా పెట్రోల్ బంకులో వర్కర్లు మోసాలకు పాల్పడుతున్నారని పలువురు వినియోగదారులు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని, ఆదిత్య పెట్రోల్ బాంక్ యజమానిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు డ్యామ్ ఎస్పీఎఫ్ ఆర్.ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు.

# స్థానికున్ని, ఉద్యమకారుడినైన నన్ను గెలిపించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్

నవతెలంగాణ-నూతనకల్



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడను స్థానికుడు అయినా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి మందుల సామేల్ ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌తో కలిసి మాట్లాడారు.14 సంవత్సరాలు రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసి,9 సంవత్సరాల నుండి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్న తనను గుర్తించి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందన్నారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.రెండు పర్యాయాలలో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇసుక దందాలే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు.ఎన్నికల ముందు కేసీఆర్ చేసిన వాగ్దానాలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కుటుంబ పాలన కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాడని అదేంటని ప్రశ్నించిన వారిని పక్కన పెడుతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.కేసీఆర్‌ను ప్రజలు గద్దె దింపడం ఖాయమని జోస్యం చెప్పారు. తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ప్రజలంతా సహకరించి తనని గెలిపించాలని కోరారు.అనంతరం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.ఎర్రపహాడ్‌లో 200 మంది పార్టీలో చేరగా వివిధ గ్రామాల నుంచి దాదాపుగా 300 మంది జాయిన్ కావడంతో హర్షం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ లింగాల పద్మారాములుగౌడ్, పసుల రవియాదవ్,కొలిచెల్మ లింగయ్య, అనంతుల నాగలింగం, అనంతుల వెంకన్న,కొంగలి నరేష్,అవిలేని నాగిరెడ్డి, అనంతుల సతీష్, ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, సర్పంచులు గుర్రం సత్యనారాయణ, తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, మరాఠి రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, నాయకులు జలగం యోగా నందం,లింగాల వెంకన్న, నారగాని యాకస్వామి పశువుల సుధాకర్, చిర్ర శ్రీనాథ్, లింగాల సతీష్, జనార్దన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగరబోతోంది

- కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ అలివేలు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేన.సూర్యాపేటలో కాంగ్రెస్ జెండా ఎగరబోతోందని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం రాత్రి స్థానిక 22 వవార్డు రాజీవ్‌నగర్ మాజీ కౌన్సిలర్ ఎల్గూరి అలివేలు చంటిబాబు,పిల్లలమర్రి మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.ఈసందర్భంగా ఆర్డీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖాళీ స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు, ఇళ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి మహిళకు నెలకు రూ.2500, ప్రతి ఇంటికి గృహజ్యోతి కింద 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నామని తెలిపారు. ఆరు గ్యారంటీలు వందరోజుల్లో అమలు చేస్తామని ఇది సోనియమ్మ మాట అన్నారు. బీఆర్ఎస్‌ప్రభుత్వంలో పార్టీ నాయకులకే తప్ప సామాన్యప్రజలకు లబ్ది జరగలే దన్నారు.కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబంలో బందీ అయ్యిందన్నారు. తెలంగాణ నిరుద్యో గులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా తన కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణారెడ్డి, అంజద్‌అలీ, అబ్దుల్ రహీం,కక్కిరేణి శ్రీనివాస్, రెబల్ శ్రీను,పందిరి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రదాత గాదరిని మళ్లీ గెలిపించుకుందాం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిశోర్‌కుమార్‌ను మళ్లీ గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల నాయకులు మల్లేశ్ కోరారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రైతు సోదరులారా 2014కు ముందు మన పరిస్థితులు ఎలా ఉన్నాయి..నియోజకవర్గంలో ఎకరాలకు ఎకరాలు పొలాలు, వ్యవసాయ భూములు ఉన్నాగాని ఎకరం భూమి సాగుచేసుకోలేని పరిస్థితి ఉందన్నారు.నీరు లేక మూడు నాలుగు బోర్లు వేసి పడక,ఒడిక్కు కరెంటు లేక అప్పుల పాలై పట్టణాలకు వలస వెళ్లి జీతాలు ఉండి బతుకులు వెళ్లదీసిన పరిస్థితులు, ఏ ఊర్లో అయినా గాని కరువు కాటకాలు విడిచిపెట్టిన ఇండ్లు కనబడేవన్నారు. కానీ 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గోదావరి జలాలు నియోజకవర్గానికి తీసుకొచ్చాక 24 గంటల కరెంటు ఇచ్చాక ఉన్న భూములన్ని సస్యశ్యామలం చేసి పచ్చని పైర్లతో ఊర్లు విరజిల్లుతున్నాయన్నారు. ప్రజలారా ఆలోచించండి కిశోర్ అన్న చేసిన అభివృద్ధి కారణంగానే ఈరోజు రైతే రాజుగా బతుకుతున్నా రన్నారు.నేడు కాంగ్రెస్‌లోకి వలస పోయే నాయకులంతా సొంత ప్రయోజనాల కోసమేనన్నారు.ఓటర్లంతా కారుగుర్తుకు ఓటేసి మూడోసారి గాదరిని గెలిపించాలని కోరారు.

# ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తాను ప్రజాసేవ కోసమే రాజకీయాలకొచ్చానని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు.సోమవారం ఆయన ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఎప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థులు ఉన్నా ప్రధాన పార్టీల నాయకులు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసమే రాజకీయాలు చేస్తున్నా రన్నారు.ఎన్నికల ముందు రావడం తదుపరి కనపడకుండా పోవడం వారికి అలవాటుగా మారిందన్నారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి తాను అత్యంత మెజార్టీతో గెలవబోతున్నట్టు తెలిపారు.



ఈ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఈ ప్రాంతంలో నెలకొన్న ఫ్యాక్టరీలలో కూడా ఉద్యోగ అవకాశాలు చూపెట్టలేకపోయారని ఆరోపించారు.ఎవరు తనను కొనలేరని, తానే కొన్ని లక్షల రూపాయలు పేద ప్రజలకు సహాయం చేశానన్నారు.కులమతాలకు అతీతంగా తనని గెలిపించడానికి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో తనకు అత్యధిక ఆదరణ ఉందన్నారు.తాను ఎన్నికైన మూడు నెలల్లోనే గ్రామ సభలు నిర్వహించి ఆయా గ్రామాలలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సాగునీటి సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని తెలంగాణ కోనసీమగా మారుస్తానన్నారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి,పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 12 మంది అభ్యర్థుల నామినేషన్లు రిజెక్ట్

- స్క్రూట్ని అబ్జర్వర్ బాలకిషన్ ముండా ఐఏఎస్, రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలోని 12 మంది అభ్యర్థుల నామినేషన్లను రిజెక్టు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి,నామినేషన్ల స్క్రూట్ని అబ్జర్వర్ బాలకిషన్ ముండా ఐఏఎస్ తెలిపారు.ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడారు.నామినేషన్ల చివరి నాటికి 33 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు.నామినేషన్లు తిరస్కరించబడిన అభ్యర్థులు కొండేటి మల్లయ్య( కాంగ్రెస్), మోత్కుపల్లి నర్సింహులు (కాంగ్రెస్), డాక్టర్ వడ్డేపల్లి రవి (కాంగ్రెస్), ఇటికాల సతీష్( దళిత బహుజన పార్టీ), గొల్ల కిరణకుమార్ (తెలంగాణ రిపబ్లిక్ పార్టీ), పందిరి కృష్ణ (పిరమిడ్ పార్టీ),అన్నెపర్తి జ్ఞానసుందర్ (స్వతంత్ర ),ఉడుగు సిద్ధార్థ (స్వతంత్ర),గుడిపురి సంజీవ (స్వతంత్ర), కొమ్ము జోహార్ (స్వతంత్ర) ,రెడ్డిమల్ల సుజన (స్వతంత్ర),చాగంటిరాములు (స్వతంత్ర) అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలలో వివిధ రకాల సమాచారం ఇవ్వకపోవడం, నామినేషన్‌పత్రాలు సక్రమంగా పూర్తి చేయనందున తిరస్కరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కుటుంబాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలోని నాల్గోవార్డులో సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ చొరవతో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో సోమవారం చేరారు.వారికి ఆ పార్టీ మండలఅధ్యక్షుడ ఎలిసోజు నరేష్ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ ఖాళీ అయ్యిందని, గాదరి కిశోర్‌కుమార్‌కు డిపాజిట్ కూడా దక్కదన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ మొహమ్మద్ హఫీజ్, మండల వర్కింగ్‌ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్,నాయకులు,ఫతేపురం సుధాకర్, నవీన్, కల్యాణ్,రషీద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ బరిలో 36 మంది అభ్యర్థులు:ఆర్ఓ

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ బరిలో 36 మంది అభ్యర్థులు ఉన్నారని రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గంలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్ రిజెక్టు చేశామన్నారు.చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, చెవుల వెంకటేశ్వర్లు ప్రపోజల్ సంతకాలు చేయకపోవడం వలన స్క్రూట్నీలో తీసివేశామన్నారు.ప్రస్తుతం 36 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలోఉన్నారని తెలిపారు.

# భర్తను హత్య చేసిన భార్య

నవతెలంగాణ-కోదాడరూరల్

భార్య చేతిలో భర్త హతమైన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన కామల్ల పుల్లయ్య(45) మృతి చెందాడు. భర్త రోజు తాగొచ్చి అనుమానిస్తూ ఉండడంతో భర్తను చంపాలని ఆదిలక్ష్మి ఫిక్స్ అయ్యింది.వెంటనే అక్కడ ఉన్న సన్నటితీగతో గొంతు నులిమిచంపింది.ఎవరికి అనుమానం రాకుండా శనివారం అంత్యక్రియలు నిర్వహిద్దామని శవానికి స్నానం చేపిస్తున్న క్రమంలో గొంతుకు గాయాలు ఉండడంతో వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగములోకి దిగిన పోలీసులు తమదైన శైలిలో విచారణ కొనసాగించడంతో అసలు నిజం బయటపడింది.టమృతుని సోదరుడు వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు గ్రామీణ సీఐ రామకృష్ణారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణపరిధిలోని కోమరిబండ సమీపంలోని తేజ విద్యాలయ పాఠశాలలో ఈనెల 14వ తేదీన వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల నిర్వాహకులు సోమిరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు 'ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టే గొప్ప ఆయుధం నిజాయితీ' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అర్హత ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చు పాల్గొనవచ్చున్నారు.తెలుగు, ఆంగ్లం భాషలలో వ్యాసరచన పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు.వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఏడు కన్సోలేషన్ బహుమతులు ఇస్తున్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# అన్నదానం మహా పుణ్యదానం

నవతెలంగాణ-మునగాల

అన్నదానం మహా పుణ్యదానమని వాసవి క్లబ్ గవర్నర్ 104ఏ వంగవీటి వెంకటగురుమూర్తి శ్రీ లక్ష్మీ దంపతులు అన్నారు.సోమవారం వారి పెండ్లి రోజు సందర్భంగా స్థానిక అయ్యప్పదేవాలయంలో భక్తులకు అన్నదానం చేశారు.అయ్యప్పస్వాములకు పండ్లు పంపిణీ చేసి వారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో వంగవేటి అంజయ్యరీజియన్ చైర్మెన్ వంగవేటి లోకేశ్వరరావు, జోన్ చైర్మెన్ చిల్లంచర్ల శ్రీనివాస రావు, కార్యదర్శి చెక్క కిశోర్, కోశాధికారి అర్వపల్లి రామారావు, బొగ్గారపు విజయ సారథి, ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌ని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**నవతెలంగాణ-బొమ్మలరామవరం**



మండలం నాగినేనిపల్లి గ్రామం నుండి కురుమ గొల్లలు 150 మంది పైగా పెద్ద ఎత్తున ర్యాలీగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను గుర్తించి ఉపాధి కింద గోర్లు కురుమ సంఘం భవనాలకు నిధులు మంజూరు కేటాయిస్తున్న, సందర్భంగా తాము సైతం సీఎం కేసీఆర్,గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,వెంట ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి సునీత భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్కేరి బీరప్ప,ఉప సర్పంచ్ రామ్రెడ్డి,డైరెక్టర్ కొండోజి ఆంజనేయులు,సీనియర్ నాయకులు నాయకులు రమేష్,కులం పెద్దమనిషి బట్కిరి అంజయ్య,సంఘం సొసైటీ అధ్యక్షులు గుజ్జ మల్లేష్,సెల్వాజి గూజ్జ సత్తయ్య, వార్డ్ సభ్యులు సత్యనారాయణ మహేష్, లిపార్టీలో చేరిన బట్కిరి బిక్షపతి,కోక్కల బాలయ్య,గుజ్జ పోశయ్య, గోపనపల్లి నరసింహ,గోపనపల్లి మల్లేష్,గుజ్జ కొమురయ్య,గుజ్జ సత్తయ్య,గుజ్జ బీరప్ప,గులన్ బిక్షపతి,బుడుమ బాల మల్లేష్,నరసింహ,గుజ నరసింహ,గుజ్జ మహేష్,గుజ్జరాజు, బట్కిర్ మల్లేష్ బట్కిరి శ్రీశైలం, బట్కిర్ మల్లేష్ బుడుమ మల్లేష్ బుడిమా ఆడివయ్య బుడుమ శేఖర్ మరియు దాదాపు 150 మంది కురుమ సంఘం కులస్తులు గొల్ల సంఘం సంకులస్తులు చేరడం జరిగింది.

# అనిల్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో తనయుడు

**నవతెలంగాణ-బోధన్‌పోచంపల్లి**



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభవా అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ రెండుసార్లు టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చారు ఈ ఒక్కసారి మా నాన్నకు అవకాశం ఇవ్వాలని ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేస్తున్నారు సోమవారం పురపాలక కేంద్రంలోప్రగతి నగర్ కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనయుడు శ్రీరామ్ అల్లుడు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఓటు పార్టీకి ఓటు వేసి కుంభ అనిల్ కుమార్ రెడ్డికి గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్ పట్టణ అధ్యక్షుడు భారతలవ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ యువత అధ్యక్షులు సీత సుధాకర్ ప్రధాన కార్యదర్శి జై సూర్య కౌన్సిలర్లు భోగభానుమతి విష్ణు మోటి రజిత రాజు నాయకులు తడక గౌరీశంకర్, వేముల పాండు, నీలమ్మ, కర్నాటిసుధారాణి బాలరాజు, తెల్ల మల్లేష్, పుట్టపర్తి ని యాదగిరి సంజీవ సుధాకర్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 5 వరకు అమల్లో ఎన్నికల నియమావళి

**భువనగిరి రూరల్ :** ఎన్నికల సంఘం విధించిన ప్రవర్తనా నియమావళి వచ్చే డిసెంబర్ 5 వ తేదీ వరకు అమలులో ఉంటుందని భువనగిరి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లయితే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తెలియజేయాలని పేర్కొన్నారు. భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08685298904 సంప్రదించాలని కోరారు.

## దొంగ అరెస్టు

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

దోపిడీ కేసులో దొంగను చౌటుప్పల్ లో అరెస్ట్ చేసి సోమవారం కోర్టుకు రిమాండ్ చేశామని చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్ తెలిపారు. మోత్కూరుమండలకేంద్రంలోని పోతాయిగడ్డ కాలనికి చెందిన సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయికుమార్ పరశురాం గ్యాస్ రిపేర్ చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఇప్పటికీ పలుస్టేషన్లో 8 కేసులు ఉన్నాయని పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు.. ఇంటికి తాళాలు వేసిన ఇంట్లో దొంగతనాలు చేస్తూ దొంగలించిన ఒక బైకు మీద 7.1 తులాల బంగారం, 63 తులాల వెండిని హైదరాబాదులో అమ్ముదామని వెళుతుండగా సోమవారం ఉదయం 7 గంటలకు వలిగొండ రోడ్డులో పోలీసుల తనిఖీలో భాగంగా పట్టుకున్నారు. సొమ్ము విలువ మొత్తం రూ.5,50,100 ఉంటుందని తెలిపారు.

## జానపద కళాకారునికి సత్కారం

**నవతెలంగాణ-బీబీనగర్**



మండలంలో జైనాపల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు సోం పేంటేశ్ కు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య కళాపీఠం 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సోం పేంటేశ్ కు జానపద కళా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా ఆయనను ఎంపిక చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణాచారి చేతుల మీదుగా జానపద కళాప్రవీణ బిరుదు ను సోమవారం నాడు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అందజేశారు. సందర్భంగా పేంటేష్ మాట్లాడుతూ జానపద కళా రంగంలో తనను గుర్తించి జ్ఞాపికను అందజేయడం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి, తెలుగు సాహిత్య కళా పీఠం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. తాను మునుముందు జానపద కళా రంగాన్ని మరింతగా ప్రజల ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పత్తిపాక మోహన్, కుర్మిళ నరసింహ గౌడ్, చిక్క రామదాసు, ఈటెల సమ్మన్న, పట్టాల అశోక్ ,చిక్క దేవదాస్, రవి కిరణ్, బతుకమ్మ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి**

కౌజులు షికారుల కోసం వెళ్లిన వ్యక్తి విద్యుద్ఘాతానికి గురై మృతిచెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల... మండలంలోని జూబ్లక్పల్లి గ్రామానికి చెందిన కప్పరి వెంకటయ్య 45 సంవత్సరాలు పాత ఇనుప సామాను బేరం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున కౌజుల షికారు కోసం దోతి గూడెం గ్రామ పరిసరాలకు వెళ్లాడు. దోతి గూడెం గ్రామానికి చెందిన రైతు శ్రీశైలం యాదవు అడవి పందుల నుండి పంటను రక్షించుకునేందుకు పొలం చుట్టూ ఐ వోల్టేజ్ విద్యుత్ అమర్చాడు. ఇది తెలియని వెంకటయ్య విద్యుద్ఘాతానికి గురై మృతిచెందాడు. రెండు రోజులైనా ఇంటికి తిరిగి రాకపోవడం ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలను గాలించారు. ఈ క్రమంలోనే మూతుడు ఆచూకీ దొరకడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ మహేష్, ఎస్సై విక్రం రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపట్టి మృతదేహాన్ని భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విక్రం రెడ్డి తెలిపారు.

## కంఠమహేశ్వర స్వామిని దర్శించుకున్న పైళ్ల

**నవ తెలంగాణ- వలిగొండ రూరల్**



మండల పరిధిలోని మొగిలి పాక గ్రామంలో సోమవారం శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి , రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , గ్రామశాఖ అధ్యక్షులు బీమానబోయిన బిక్షపతి, మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, పబ్బు నర్సింహా, గుండెపూరి అంజయ్య పాల్గొన్నారు.

## చీమలకొండూరులో కాంగ్రెస్ ప్రచారం

**భువనగిరిరూరల్ :** మండలంలోని చీమల కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-రాజాపేట**

డీసీసీబీ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాజాపేట మండలం బేగంపేట నుండి బీఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ కార్యకర్త మూల మల్లేష్ యూత్ కాంగ్రెస్ నుండి ఇండ్ల స్వామి దేవనపల్లి నరేష్ మరియు సిపిఐ నుండి ప్రధాన కార్యదర్శి మూల హరినాథ్ నీల ఆంజనేయులు తో పాటు సిపిఐ కార్యకర్తలు దాదాపు 15 మంది బిజెపి నుండి ఆకుల ఐలయ్య చంటిగారి రమేష్, కాంగ్రెస్ నుండి బిజెపి నుండి దాదాపుగా 40 మంది కార్యకర్తలు మహిళలు భోగ వసంత, మరో పదిమంది మహిళలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. భోగ హరినాథ్ ,ఎడ్ల ఇంద్రారెడ్డి, సర్పంచ్ పంబ కరుణాకర్ ,బద్దం మధు రెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల నరేందర్ రెడ్డి, నాగారం ప్రశాంత్, చెడుదీపు అంబ బాయ్, నాగారం ప్రశాంత్, మంత్రాల సుమన్, చిగుల్ గణేష్, గౌడల్లి రాజేష్ ఆకుల నరసింహులు ,తోట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు సీపీఐ మద్దతు

**నవతెలంగాణ-రాజాపేట**



రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య కి పూర్తి మద్దతు తెలుపుతూ మండలంలోని కమ్యూనిస్టు గ్రామ కార్యదర్శులు పూర్తిస్థాయిలో గెలుపు కొరకు పని చేయాల్సిందిగా మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండవుల బస్వరాజ్, గోల్కొండ బిక్షపతి, మేడిశెట్టి సురేష్, ఐరన్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు

**నవతెలంగాణ-రాజపేట**



ఆలేరు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కి టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శుల నిర్ణయం మేరకు బేశరత్తుగా సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ఆదివారం నిర్ణయం తీసుకున్నారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టు విషయంలో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రమేయం ఉన్నటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తీర్మానించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు మద్దతును ప్రకటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, టీడీపీ భువనగిరి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అనంతల నరసింహారెడ్డి యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ మండల పార్టీ కార్యదర్శి కళ్లెం బాబురావు యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్ బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షులు చాగంటి బాల నరసింహ మోటకొండూరు మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

**నవతెలంగాణ- రాజాపేట**

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సుమారు 150 మంది బిఆర్ఎస్ ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగిర్తి రాజిరెడ్డి, గౌటే లక్ష్మణ్, ఆడెపు శ్రీశైలం, గాడిపల్లి శ్రవణ్, జాల ఉపసర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచిలు ఇస్తారి, అంకతి బాలయ్య తదితరులున్నారు.

## శీనన్న గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-రాజాపేట**

రాజాపేట మండలం చల్లురు, పారుపల్లి గ్రామాలలో సోమవారం భారతీయ జనతా పార్టీ ప్రచారంలో భాగంగా సీనియర్ నాయకులు ఉపసర్పంచ్ బింగి శ్రీను, బర్మా శ్రీశైలం, సి.రవికుమార్, రామకృష్ణ, మహేశ్వరం సదానందం, భూత్ అధ్యక్షులు ఉప్పల కిరణ్ కుమార్ గౌడ్, భూత్ కార్యదర్శి గుజ్జుక సందీప్, బిజెవైమ్ గౌరవ అధ్యక్షులు ఉచెంతల రాజు, అధ్యక్షులు గుంటి బాలు, ఉపాధ్యక్షులు ఉచెంతల మల్లేశం, శ్యామల వినేయ్, కార్యదర్శి రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు చిక్కుడు కరుణాకర్, దుడుక కిరణ్,చిక్కుడు అజెయ్, మహేశ్వరం శేఖర్, సెంచు ధినిష్, కూతురు వంశిలు పాల్గొన్నారు.

## అవ్వా.. నీమెడలో గజ్జలు ఇస్తావా...

**నవతెలంగాణ-బొమ్మలరామారం**



ఆడబిడ్డగా ఆదరించి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత బొమ్మలరామారం మండలంలోని గిరిజన తండాలో సోమవారం ప్రచారం నిర్వహించారు. వృద్ధురాలు దగ్గరికి వెళ్లి మెడలో గజ్జలు పట్టుకొని ఓటేస్తావా అవ్వా అని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీఠం వేసిందన్నారు.

## ఇద్దరిపై కేసునమోదు

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ నాగిరెడ్డి సోమవారం తెలిపారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ భువనగిరి పరిధిలో సోమవారం రోజున 8.35 లీటర్ల మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు, వాటి విలువ 9వేల135 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని తరలించినా, శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బుద్ధవనంలో ఘనంగా ధమ్మదీపోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ ప్రభుత్వం నాగార్జున సాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టులో రెండో ధమ్మదీపోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించి నట్లు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుమడు మాజీ పార్లమెంటు సభ్యులు భారీప బహుజన్ మహాసంగ్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ అంబేద్కర్ మాట్లాడుతూ సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న అసమానత అనే అంధకారాన్ని దమ్మ దీపోత్సవం ప్రారద్రోలాలన్నారు. ధమ్మ దీపయాత్రలో మల్లెపల్లి లక్ష్మయ్య, ఈమని శివనాగిరెడ్డి, కే.సుధారెడ్డి, కేకే.రాజా, కెఎల్ఎన్ మూర్తి, డిఆర్.శ్యాంసుందర్రావు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ప్రసన్న రాజ్ సవాల్

నవతెలంగాణ-నకిరేకల్

2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కోమటిరెడ్డి బ్రదర్స్ ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఆ తర్వాత ఆర్థిక పరిస్థితి ఎలా ఉందన్న విషయంపై కోమటిరెడ్డి బ్రదర్స్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ సలహా ఇచ్చారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ పాలనా కాలంలో కాలువలు తవ్వారు.. ప్రాజెక్టులు కట్టారు.. కానీ బాగుపడ్డది.. కాంట్రాక్టర్లు మాత్రమే నన్నారు. దానివల్ల బ్రదర్స్ కోట్లకు పడగలెత్తారని పేర్కొన్నారు. వీటిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కొండ జానయ్య గౌడ్, రాచకొండ శ్రవణ్, మురారిశెట్టి కృష్ణమూర్తి, రాచకొండ వెంకన్న, గుర్రం గణేష్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

నవతెలంగాణ-కేతపల్లి

అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతెపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖఅధ్యక్షులు నాయకులు సోమవారం కేతేపల్లి మండలంలోని జ్యోతి ఫంక్షన్ హాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ సైదులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో 50 మంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపేట మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు నారగొని ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు చింత నర్సింహ, రాగ ముత్తయ్య, చందుపట్ల లాజర్, చందుపట్ల ఏసొబ్, షేక్ జనిమియ, చింతపల్లి అశోక్ లింగం రమేష్, గాజుల వంశీ,గాజుల భారత్,ప్రవీణ్, పట్టిటే నిఖిల్, తేజ, చింటూ, ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, జెడ్పీటీసీ బొప్పానీ స్వర్ణలత సురేష్,బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారం వెంకట్ రెడ్డి,సర్పంచ్ జానకి రాములు,ఉప సర్పంచ్ తాండు రాములు, గ్రామ శాఖ అధ్యక్షులురాచకొండ సైదులు, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ దాసరి లింగయ్య, కార్మిక శాఖ అధ్యక్షులు దాసరి సుధాకర్ మైనార్టీ మండల ఉపధ్యక్షులు యూసుఫ్అలీ, మాజీ ఎంపీటీసీ దాసరి సునిత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గ సీపీఐ. టీజేఎస్ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనా వత్ బాలునాయక్ కు ఓటు వేయాలని సోమవారం పట్టణంలో 12 వ వార్డులో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ కార్డులను ఇంటింటికి పంచుతూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి ఖాలీద్ అహ్మద్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ అమర్ , మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి, సుజిత్ యాదవ్, నాగరాజు , అంబెద్కర్, మెయిన్, .హరి,బాబురామ్, లక్ష్మీ,పాల్గొన్నారు.

## నియంత పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-చింతపల్లి



బీఆర్ఎస్ నియంత పరిపాలనకు చరమగీతం పాడాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావతు బాలునాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పలువురు సిపిఐ, బీఆర్ఎస్ పార్టీని వీడి రాష్ట్ర నాయకులు జాల నర్సింహా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో మండల మైనారిటీ యువ నాయకులు ఎండీ అఫ్జల్, ఎండీ అన్వర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కోఆప్షన్ సభ్యులు జహంగీర్, ఎంపిటిసి సదానందం మాజీ ఎంపీటీసీ కాసారపు శ్రీను, ఎలిమినేటి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంకి కిషన్, నాగటి లింగయ్య, వెంకటయ్య, యాచారం శ్రీను, అబ్బయ్య, సాయిలు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- పోలింగ్ కేంద్రాలలో కనీస అవసరాలు ఏర్పాటు చేయాలి
- సిబ్బందికి భోజన సదుపాయం పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు చేయాలి
- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్‌లో ఆర్ఓలు, ఏఆర్ఓలు, సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ ఆఫీసర్లు చాలా జాగ్రత్తగా తమ బాధ్యతలు నిర్వహించాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో సెక్టార్ వైస్ గా ఎన్నికల మెటీరియల్ ను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పన లో భాగంగా త్రాగు నీరు, టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం మొదలగు పెండింగ్ ఉంటే సెక్టార్ ఆఫీసర్లు ఇంజనీరింగ్ అధికారులు,ఎంపిడిఓ లు,పంచాయతీ కార్యదర్శులు వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల తేదీన ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయం కూడా పంచాయతీ కార్యదర్శులే ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆబ్సెంట్ ఓటర్ల కోసం ఆర్వోల స్థాయిలో ఒక రూట్ మ్యాప్ ను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఆబ్సెంట్ ఓటర్ల కోసం ఎన్నికల సిబ్బందిని కేటాయించి ఆయా తేదీలలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 80 సంవత్సరాలకు పైపడిన వారికి, పిడబ్ల్యూడి ఓటర్లకు ఈ సౌకర్యం కల్పించాలన్నారు. కొత్త ఓటర్ల జాబితాలు వచ్చినందున ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. బూత్ లెవెల్ లో అవగాహన కలిగించాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వారికి కేటాయించిన నియోజకవర్గ కేంద్రాలలో ఫామ్ 12 ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇతర జిల్లాలలో తమ ఓటు ఉన్నట్లయితే వారికి ఎన్నికల నిబంధనల మేరకు ఓటు వేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధులలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజిస్టర్లను ఎలా నిర్వహించాలి, ప్రో ఫార్మలను ఎలా పూర్తి చేయాలి, ఈవీఎం మిషన్లు ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలి మాక్ పోలింగ్ ఎలా నిర్వహించాలి, సాంకేతిక సమస్యలు తలెత్తితే ఏమి చేయాలి, తదితర సమగ్ర అంశాలపై అవగాహన కలిగించారు. అదే విధంగా కలెక్టర్ పలువురు సెక్టార్ ఆఫీసర్లను ప్రశ్నించి సమాదాలను రాబట్టారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్వో లు హేమంత్ కేశవ్ పాటిల్, జే. శ్రీనివాస్, రవి, చెన్నయ్య, శ్రీరాములు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి బొల్లి గుట్ట తండా ఎర్ర బిచ్చ తండా వెంకట్ తండాలకు చెందిన వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మారుపాకుల సురేష్ గౌడ్, టీవీ యాన్ రెడ్డి, నాగవరం నరేందర్ రావు,రమావత్ రమేష్, కడారి తిరుపతయ్య, సైదులు, మాజీ ఎంపీటీసీ జెల్ల రేణు గౌడ్,పాత్లవత్ దాస్రు నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి లెంకలపల్లి సర్పంచ్

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పాక నగేష్ యాదవ్ సోమవారం కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సర్పంచ్‌తో పాటూ గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, పాక అంజయ్య, పగిళ్ల రాజశేఖర్, పాక పరమేష్, కాటగోని రమేష్ గణేష్ సాయి, నవీన్, మేతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాస్థాయి కళాఉత్సవ్ పోటీలు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

విద్యార్థుల్లో దాగివున్న సహజ కళలను వెలికి తీసేందుకు గాను జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలను నేటి ఉదయం 10 గంటల నుండి స్థానిక డైట్ కళాశాల నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి 9 నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ప్రతి విభాగంలో బాలికలు, బాలురు పాల్గొనవలసి ఉంటుంది. కళా ఉత్సవ్ పోటీలు మొత్తం 10 కళలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయస్థాయి విజేతలకు ప్రతి విభాగం నందు మొదటి బహుమతి రూ.25,000, రెండో బహుమతి రూ.20,000, మూడో బహుమతి రూ.5,000 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థులను గైడ్ టీచర్‌తో పాటు కళాఉత్సవ పోటీలకు హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## అవినీతి కుటుంబపాలన అంతమొందించండి

నవతెలంగాణ-నకిరేకల్

దశాబ్దాల తరబడి ఏలిన కాంగ్రెస్ అవినీతి, దశాబ్ద కాల బీఆర్ఎస్ కుటుంబ పాలన చూసి విసిగి వేసారిన ప్రజలంతా ప్రజాశాంతి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి కదిరే కిరణ్ కుమార్ కోరారు. సోమవారం నకిరేకల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు బీసీలకు 60 శాతం సీట్లు ఇవ్వాల్సి ఉండగా అందులో సగం కూడా ఇవ్వకుండా బీసీలను మోసం చేశారన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడేందుకు ఏర్పడిన ప్రజాశాంతి పార్టీ కి కూడా ఒకసారి అవకాశం ఇవ్వాలని కిరణ్ కోరారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు మల్లయ్య సైదులు ప్రవీణ్ శ్రవణ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చింతపల్లి మండలం బీఎస్పీ మండల అధ్యక్షుడు చెన్నపాక నరేష్ బీఎస్పీకి రాజీనామా చేసి తన అనుచరులు సుమారు 100 మందితో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్‌ని గెలిపించండి

నవతెలంగాణ-కేతపల్లి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ కోరారు. కేతేపల్లి మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో తన తండ్రి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంపా సాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ జటంగి వెంకట నర్సయ్య, ఎన్‌యస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్, కొప్పోల్, ఉప్పల పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కప్పల సైదులు, గుర్రం సైది రెడ్డి, నాయకులు బీరం జాన్ రెడ్డి, అల్లి మల్లేష్, మట్టి సల్మాన్,గ్రామ సర్పంచ్ యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎన్ యస్ యు ఐ నాయకులు మున్న అశోక్ కుమార్, కిరణ్, లక్కీ, ధోనీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.